ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం
8-2-2025
పేజీలు 10

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## వైభవంగా శ్రీవరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి నిత్య కళ్యాణం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో మిగతా 2లో

## వైసీపీ అధినేత జగన్ కు ఓర్పు అవసరం

### మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి హితవు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఓర్పు అవసరమని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సూచించారు. విజయసాయిరెడ్డిని ఉద్దేశిస్తూ జగన్‌మోహన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై ఆయన స్పందించారు. జగన్కు ఇప్పటికే చాలా మంది శత్రువులున్నారు. రాజకీయాల్లో సహజంగా మిగతా 2లో

## బియ్యం రవాణాలో విశాఖ పోర్టు కొత్త రికార్డు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**



విశాఖపట్నం పోర్టు రైస్ ఎగుమతుల్లో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈక్యూ వన్-ఎ బెర్త్ వద్ద ఎం.వి ఎల్ ఫ్రోత్రియ నౌకలో 7,790 మెట్రిక్ టన్నుల బియ్యం సంచులను బ్రేక్-బల్క్ ద్వారా విజయవంతంగా లోడ్ చేసింది. గతంలో ఆగస్టు 10, 2024న ఈక్యూ-4 వద్ద ఎం.వి ఎయిమ్స్ విజడం నౌకలో రవాణా చేసిన 6,758 మెట్రిక్ టన్నుల రైస్ లోడింగ్ ఇప్పటి వరకూ మిగతా 2లో

## జగన్ 2.0 కాదు 1.1 అని పెడితే బాగుంటుంది

### వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సూచన

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**



ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి 2.0 అనడం హాస్యాస్పదంగా ఉందని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ట్వీట్ చేశారు. జగన్ రెడ్డి 2.0 అని ప్రచారం చేస్తున్నారు. 2.0 కన్నా 1.1 అని పెడితే లెవన్ రెడ్డికి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. వైనాట్ 175 అంటూ అరిచి 11కి పడిపోయాడు. ఈ సారి 1.1 అని అంటే కనీసం ఆ ఒక్క సీటైనా దక్కదేమో పాపం? అని ప్రణవ్ గోపాల్ ట్వీట్ చేశారు.

## అట్టహాసంగా కొనసాగిన స్వామి వివేకానంద శోభాయాత్ర

### శోభయాత్ర ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**



స్వామి వివేకానంద నేషనల్ యూత్ డే (వివేకనంద జయంతి) సందర్భంగా విశాఖ రామకృష్ణ మిషన్ ఆశ్రమము ఆధ్వర్యంలో స్వామి వివేకానంద శోభాయాత్ర ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ద్వారా కార్యక్రమాన్ని ర్యాలీని మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## పలు అంశాలపై నోడల్ అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని రకాల కార్యకలాపాలను అత్యంత సజావుగా, పారదర్శ కంగా నిర్వహించాలని నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. నామినేషన్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పన, జాబితాల తయారీ, సిబ్బంది కేటాయింపు, వివిధ రకాల విధుల నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, అనుమతుల జారీ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, సింగిల్ విండో విధానం పాటించాలని సూచించారు. ఆయా నోడల్ అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి ఆరా తీసిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు తు.చ. తప్పకుండా నిర్వర్తించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని అన్ని కార్యకలాపాలను నిర్వహించాలని మిగతా 2లో

# రాష్ట్రంలో నేటి నుంచి వాట్సాప్ గవర్నెన్స్

## -వాట్సప్ నంబరు 9552300009 ద్వారా డౌన్‌లోడ్

## - నేడు ఇంటర్ హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం




**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

రాష్ట్రంలో వాట్సప్ గార్డెన్స్ శుక్రవారం నుంచి ప్రారం భమైంది. వాట్సాప్ నెంబర్ 9552300009 నెంబర్ కి డయల్ చేసి హాయ్ అని మెసేజ్ పెట్టగానే ప్రభుత్వ సేవల జాబితా అందుబాటులోకి వస్తుంది. తద్వారా అవసరమైన సేవలను వినియోగించే అవకాశం ఏర్పడు తుంది. మొట్టమొదటిగా ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు వాట్సప్ ద్వారా నేటి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కాలేజీలు హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 161 సేవలను అందిస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 10 లక్షలకు పైగా విద్యార్థులు ఉన్నారు. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా వారంతా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. త్వరలో పదో తరగతి విద్యార్థులకూ ఇలాంటి అవకాశం కల్పించాలని విద్యా శాఖ భావిస్తోంది.

**ఇలా డౌన్?లోడ్ చేసుకోవాలి అంటే..**

ప్రభుత్వం ఇచ్చిన 9552300009 నెంబర్?కి హాయ్ అని వాట్సప్?లో మెసేజ్ చేయగానే, సేవను ఎంచుకోండి అంటూ ఒక ఆప్షన్ వస్తుంది. దానిపై క్లిక్ చేస్తే అక్కడ కొన్ని సేవలు మిగతా 2లో

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అయిదో రోజు నాలుగు నామినేషన్లు

## అభ్యర్థుల నుంచి పత్రాలు స్వీకరించిన ఆర్వో, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానానికి శుక్రవారం మరొక నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. పీఆర్టీయూ మద్దతుతో బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, స్వతంత్ర అభ్యర్థులు నూకల సూర్యప్రకాష్, రాయల సత్యన్నారాయణ, పోతల దుర్గారావు తమ మద్దతుదారులతో కలిసి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌కు తన కార్యా లయంలో సంబంధిత పత్రాలను అంద జేశారు. ఈ క్రమంలో అభ్యర్థులందరిచేతా జిల్లా కలెక్టర్ ప్రమాణం చేయించారు. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 03 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియకు గడువు కాగా ఇప్పటికే అయిదు రోజుల గడువు అయిపోయింది. రెండో శనివారం, ఆదివారం సెల వు దినాలు కావటంతో సోమవారం ఒక్కరోజే నామి నేషన్లు వేయడానికి గడువు ఉంది. ఇప్పటి వరకు ఎనిమిది నామినేషన్లు దాఖలవ్వగా అభ్యర్థులు 14 సెట్లు సమర్పించారు. ఏఆర్వో, జిల్లా రెవె న్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అది . కారి, వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి దయానిధి, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది అభ్యర్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు.

# ఎం.ఎస్.ఎం.ఈ ల సర్వే లక్ష్యాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

జిల్లాలో చేపడుతున్న ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మరియు మధ్య తరహా సంస్థలు) సర్వే సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జీఎం వలన సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు ఐదు ఎం.ఎస్.ఎం.ఈల సర్వే చేయాలన్న లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆ దిశగా సర్వే జరగాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. జియ్యమ్మవలస మండల తహశీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అక్కడ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎం.ఈల సర్వేపై వివరాలను సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ తేల్చిచెప్పారు. చేపడుతున్న సర్వేలో సమగ్ర వివరాలు ఉండాలని, లక్ష్యాలు కన్నా ఎక్కువ సర్వే చేయగలగాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధానమంత్రి జన్ మన్, లే అవుట్లలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహ నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారులను చైతన్యపరచి గృహాలు నిర్మించుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. తొలుత బీజేపురంలోని లోతువానివలసలో రూ.80 లక్షలతో ప్రారంభించనున్న రహదారి పనులను కలెక్టర్ పరిశీలించి, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజినీర్లకు, గుత్తేదారునికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో తహశీల్దార్, ఉప కార్య నిర్వాహక, సహాయ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# నో పార్కింగ్ జోన్‌గా ఆర్టీసి కాంప్లెక్స్

## ప్రయాణీకుల అవస్థలు! -ట్రాఫిక్ పోలీస్ ల చలానాలు!

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్**

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారయింది విజయనగరం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహణ పరిస్థితి. పేరుకి ప్రజా రవాణా వ్యవస్థ అన్నప్పటికీ కూడా ప్రజల అవసరము సౌకర్యాలను పట్టించుకోకపోవడం ఆర్టిసి ప్రత్యేకత. ఇప్పటికే బస్సుల నిర్వహణ అధ్వానంగా ఉండడంతో ప్రజలు క్రమంగా ఆర్టీసీకి దూరం అవుతున్నారు. ప్రజలకు అవసరమైనన్ని బస్సు సర్వీసులను నిర్వహించడంలో ఆర్టీసీ ఎప్పుడో విఫలమైంది. ఉన్న బస్సులను కూడా శుభ్రత లేకుండా నిర్వహిస్తూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ కారణంగానే దూర ప్రాంత బస్సులను సంబంధించి ప్రజలు ప్రైవేటు వాహనాలపై ఆధారపడటం జరుగుతోంది. ప్రజలకు రవాణా సేవలు అందించే ఉద్దేశంతో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకోసం బస్సులను సంస్థ నిర్వహించడంతోపాటు బస్సు స్టేషన్లను కూడా ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలను ప్రయాణికులకు కల్పించాలి. కానీ విజయనగరం ఆర్టీసీ అధికారులు తమ రూటే సెపరేటు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. సేవ అన్నదానికి ముసుగేసి అక్షరాల వ్యాపార సంస్థగా మార్చేశారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ను ఒక్కసారి పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది.

**నో పార్కింగ్ జోన్....!**

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ను నో పార్కింగ్ జోన్ గా ప్రకటించినట్లే కనిపిస్తోంది. అదెలా అవుతుంది మరి బస్సు కాంప్లెక్స్ కు వచ్చే వాహనాల పరిస్థితి ఏమిటనే కదా మీ సందేహం. ఇక్కడ మరో విషయం ఉంది వేరే ప్రాంతాలకు వెళ్లాల్సినటువంటి ద్విచక్ర వాహనాల వారు తమ వాహనాలను పార్కింగ్ చేసుకుందుకు కాంప్లెక్స్ లోపల ప్రైవేటు వ్యక్తులకు అద్దె ప్రాతిపదికన పార్కింగ్ స్థలాలను కేటాయించారు. అయితే ఎవరైనా తమ వారిని బస్ కాంప్లెక్స్ కు వాహనంలో తీసుకుని వచ్చి అక్కడ వదిలి వెళ్ళేందుకు అవకాశం లేకుండా చేశారు. ఇంతోటి విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ కు ప్రయాణికులు ఎవరైనా తమ కారులో గాని లేదంటే ద్విచక్ర వాహనంలో గాని తమ వారిని తీసుకువచ్చి అక్కడ దింపి లోపలకు వెళ్లి వారిని బస్సు నెక్కించే అవకాశం లేకుండా చేశారు. అంటే వారు తీసుకుని వచ్చే వాహనాలు ఎక్కడ పార్కు చేయాలో తెలియదు. కాంప్లెక్స్ లోపల కేవలం వేరే ఊరికి వెళ్లడానికి ఉన్నటువంటి వాహనాలే ప్రైవేట్ వ్యక్తుల దగ్గర పార్కింగ్ చేయాలి. అంతేగాని ప్రయాణికులు తమ వారితో అక్కడదాకా వచ్చినా లేదంటే వేరే ఊరు నుంచి బస్సుల్లో వచ్చిన ప్రయాణికులను తీసుకుని వెళ్లేందుకు విజయనగర పరిసరాలలో వారు వాహనంలో వచ్చిన ఆవాహనాలని పార్కింగ్ చేసుకునే స్థలం అక్కడ లేదు. కాంప్లెక్స్ బయటేమో పోలీసులు విజృంభించి నో పార్కింగ్ బోర్డులు పెట్టేశారు. అక్కడ వాహనాలు ఆపితే భారీ మొత్తంలో జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. అంటే ఆర్టీసీ పరిసరాలన్నీ కూడా నో పార్కింగ్ జోన్గా మార్చేశారన్నమాట. ఊళ్లో ఎవరైనా తమ వారిని బస్సు ఎక్కించేందుకు వాహనాలపై రాకూడదు. అలాగే ఎవరైనా దూర ప్రాంతాల నుంచి బస్సులో వస్తే వాళ్లని తీసుకొని వెళ్ళడానికి కూడా ఊళ్లో వాళ్లు ఎవరు వాహనాలతో అక్కడికి రాకూడదు. వాళ్లు పక్కాగా ఆటోలపైనే ఆధారపడాలి. ఇది ఎక్కడి చోద్యమని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒకవైపు ఆర్టీసీ అధికారులు మరోవైపు మిగతా 2లో



## వైభవంగా శ్రీవరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వైసీపీ అధినేత జగన్ కు ఓర్పు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యర్థులుంటారు. రాజకీయాల్లో పరిస్థితులు ఎలాంటి వాళ్లనైనా ఒక్కోసారి వెనకడుగు వేసేలా చేస్తుంటాయి. తెలివిగా నడుచుకుంటేనే భవిష్యత్ వుంటుంది అని విజయ్ సాయి రెడ్డి హితో పలికారు. మొండిగా ముందుకుపోతే ఇబ్బందులు తప్పవు. ఈ విషయంలో జగన్ వైఖరి కొంత భిన్నంగా వుంటోంది అని సాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ట్విట్టర్ వేదికగా ఆయన జగన్ పై కామెంట్స్ చేశారు. ఇంకా మూడేళ్లకు పైగా రాజ్యసభ పదవీ కాలం వుండగానే, అది కూడా వైసీపీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో విజయసాయిరెడ్డి రాజీనామా నైతికంగా జగన్కు పెద్ద దెబ్బే. అయితే పార్టీ నడిపే నాయకుడికి కాస్త ఓర్పు వుండాలి అని ఆయన చెప్పారు. జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నానని సాయి రెడ్డి స్పష్టం చేశారు.

## బియ్యం రవాణాలో విశాఖ పోర్టు కొత్త రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

రికార్డ్గా ఉంది. ప్రస్తుతం పోర్ట్ ఈ రికార్డ్ ను అధిగమించి నూతన రికార్డ్ ను నెలకొల్పింది. వివిధ ఎగుమతిదారులు, స్టీవెడోర్లు సంయుక్తంగా మిస్సర్స్ స్పార్టన్స్ ఏజెన్సీ ద్వారా రైస్ ను లోడింగ్ చేసారు. ఈ నూతన రికార్డ్ పోర్టు సమర్థతను, సామర్థ్యాన్ని తెలియజేస్తోంది.

## అట్టహాసంగా కొనసాగిన స్వామి వివేకానంద శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ర్యాలీని ఫ్లాగ్ చేయడం ద్వారా కలెక్టర్ యాత్రను ప్రారంభించారు. ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్‌తో సహా సుమారు 5000 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ శోభయాత్ర 7 హిల్స్ హాస్పిటల్ జంక్షన్ నుండి రెవెన్యూ క్వార్టర్స్ వరకు కొనసాగింది. తదనంతరం స్వామి వివేకనంద విగ్రహానికి నివాళులు అర్పించారు తధానంతరము విశాఖ జిల్లా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడారు.

## రాష్ట్రంలో నేటి నుంచి వాట్సాప్ గవర్నెన్స్

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తాయి. అందులో విద్య సేవలుపై క్లిక్ చేయాలి. అందులో పరీక్ష హాల్ టికెట్ డౌన్?లోడ్?పై క్లిక్ చేయగానే, ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్? డౌన్?లోడ్ చేసుకోండి అనే ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్ చేసి, మీ రోల్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేస్తే హాల్ టికెట్ మీ ఫోన్?లోనే ఎంతో సింపుల్?గా డౌన్?లోడ్ అవుతుంది. ఇదేవిధంగా ప్రజలు తమకు అవసరమైన సేవలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. దీనివలన ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగే ప్రయాస తగ్గుతుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

## ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది తరలింపు, ఇతర ఎన్నికల సామగ్రి తరలింపు తదితర అవసరాలకు రవాణా సదుపాయం ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని సూచించారు. సమావేశానికి హాజరైన అధికారులు వారి పరిధిలోని పరిస్థితుల గురించి రిటర్నింగ్ అధికారికి వివరించారు. ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నో పార్కింగ్ జోన్‌గా ఆర్టీసి కాంప్లెక్స్

(మొదటి పేజీ తరువాయి)




పోలీసులు కలిసి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు.

**వ్యాపార యావ...!**

ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాలు కల్పించలేదు గాని ఆర్టీసీ అధికారులు అడుగడుగున వ్యాపారం యావతో ఏదోరకంగా సొమ్ము తీసుకుందుకే చూస్తున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఒక్కసారి మనం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని పరిశీలించినట్లయితే ఈ విషయం స్పష్టం అవుతుంది. కాంప్లెక్స్ ముఖద్వారం లో గతంలో వచ్చిన వాహనాలు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టి అద్దెక్కించుకొని ఆర్టీసీ సొమ్ము చేసుకుంటోంది. మరోవైపు మరికొంత భాగాన్ని హొటల్కు అద్దెకిచ్చారు. ఇంకొంత బాగానే ఆర్టీసీ వారు పార్సిల్ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంటే ఎక్కడికక్కడ ఉన్న స్థలాన్ని అద్దుపెట్టుకుని సొమ్ము చేసుకుందామన్న యావ తప్ప ప్రయాణికులకు తగిన వసతిని సౌకర్యాన్ని కల్పించాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయం.

**ఇదేమి చోద్యం!**

ఆర్టీసీ అధికారుల తీరును చూసి జనం ఇదేమి చోద్యం అంటూ బుగ్గలు నొక్కుకుంటున్నారు. ముందు ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలి. ప్రయాణికులకు అవసరమైన ప్రాంతానికి బస్సులు వేయాలి. బస్సులన్నీ శుభ్రంగా ఉండాలి. అసలు ఆర్టీసీ కాంప్లెక్స్ కు రావడానికి వెళ్లడానికి ప్రయాణికులకు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ అధికారులు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయరు. మరోవైపు ట్రాఫిక్ పోలీసులు తగుదునమ్మా అంటూ నో పార్కింగ్ బోర్డులు పెట్టేసి ప్రయాణికులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కోసం మరుపు ఏమిటంటే ఆ నో పార్కింగ్ జోన్ దగ్గర పోలీస్ స్టిక్కర్ ఉన్న వాహనాలు ఆగవచ్చు. భారతదేశంలో రూల్ ఆఫ్ లా సమన్యాయ పాలన సూత్రము పోలీసులకు వర్తించదు కదా! కానీ కనీసం ఆర్టిసి అధికారులైన సామాన్య ప్రయాణికుల కోసం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది కదా! ఆర్టీసీ అధికారులు ఒక్కసారి ఆలోచించండి. ప్రయాణికుల అవస్థలు గమనించండి. తమ వారిని ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర దింపేందుకు అలాగే దూరప్రాంతాల నుంచి వచ్చిన తమ వారిని తీసుకొని వెళ్లేందుకు వాహనాలు పెట్టుకునేందుకు స్థలాన్ని ఏర్పాటు చేసి పుణ్యం కట్టుకోండి. అయ్యా ట్రాఫిక్ పోలీసులు మీరు కాస్త ఆలోచించండి.

## రాష్టంలో తొలిసారిగా విశాఖ పోర్ట్ స్టేడియంలో స్నో స్టేషన్

### లాంచానంగా ప్రారంభించిన పోర్ట్ చైర్మన్ డా ఎం అంగముత్తు




**అక్కయ్యపాలెం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని తొలిసారిగా విశాఖలోని పోస్ట్ స్టేడియంలో మంచుతో కూడిన స్నో స్టేషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని పోస్ట్ చైర్మన్ డాక్టర్ మదియన్ అంగముత్తు అన్నారు శుక్రవారం అక్కయ్యపాలెం హైవే వద్ద గల పోర్ట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్నో స్టేషన్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే టైప్ వన్ అయినటువంటి బెంగళూరు హైదరాబాద్ ఢిల్లీ ముంబై నగరాల్లో స్నో స్టేషన్ ఉన్నాయన్నారు టైప్ టు సిటీలో ఇవి లేవని తొలిసారిగా రాష్ట్రంలోనే విశాఖ నగరంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు దీని ఏర్పాటుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు. కాశ్మీర్ డార్జిలింగ్ వంటి మంచి ప్రాంతాలకు వెళ్లకుండానే ఇక్కడే మంచు అందాలను తిలకించవచ్చని ఆయన తెలిపారు ముఖ్యంగా స్నో స్టేషన్ సందర్శించే వారికి మంచు కొండల్లో పర్యటించే అనుభూతి కలుగుతుందన్నారు సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా టెంపరేచర్ 5 నుండి 8 డిగ్రీల ఉండేలా మెయింటినెన్స్ చేస్తామని ఆయన తెలిపారు తప్పనిసరిగా విశాఖ వాసులతో పాటు రాష్ట్రంలోని ప్రజలు కూడా ఈ స్నో సందర్శించి కొత్త నిభూతిని పొందుతారని ఆంకాకిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇదేవిధంగా టూరిస్ట్ లు ఇటువంటి ప్రదేశాల్లో ఎంజాయ్ చేయడానికి ఇష్టపడతారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు బొడ్డేటి ప్రమోద్ కుమార్,బొడ్డేటి నరేంద్ర కుమార్,పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి కేంద్రాలు ఉన్న నిరుపయోగం

## ఇది కనిమెట్ట పంచాయతీ దుస్థితి

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

సంపద సృష్టి కేంద్రాల పేరుతో లక్షలాది రూపాయలతో వెచ్చించి నిర్మించిన కేంద్రాలు లక్ష్యాలు నీరుగారి పోతున్నాయి. ఇందుకు నిదర్శనమే తనిమెట్ట పంచాయతీ. కనిపెట్ట పంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు పంచాయతీలో ఉన్న చెత్తను అంతా సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఎరువులు తయారు చేయాలన్నది లక్ష్యం. ఇదే లక్ష్యంతో కనిమేట్ట జాతీయ రహదారి పక్కన లక్షలాది రూపాయలతో సంపద సృష్టి కేంద్రం కింద షెడ్లతోపాటు తడి పొడి చెత్తల కావలసిన కుండీలను కూడా నిర్మించారు. షర్ట్ నిర్మించిన మొదటిలో పెనుమెట్ట పంచాయతీ పరిధిలో ఉన్న పెనిమెట్ట, గుండప్ప రెడ్డిపాలెం గ్రామాలకు చెందిన తడి, పొడి చెత్తను పారిశుధ్య కార్మికుల ద్వారా సేకరించి సంపద సృష్టి కేంద్రానికి. ఇదే కేంద్రంలో కొన్ని తొట్టిలలో వానపాముల తయారీ కేంద్రాలను కూడా నిర్మించారు. కొంతమేర సేకరించిన చెత్త ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసినప్పటికీ తర్వాత క్రమేనా చెత్త సేకరణకు స్వస్తి పలికి రహదారులపైనే చెత్తను డంపింగ్ చేయాల్సి వస్తుందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులకు సరిగా వేతనాలు చెల్లించకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందంటూ ఫలితంగా దూరంగా ఉన్న చెత్త సంపద కేంద్రానికి చెత్త తరలించడం కష్టతరంగా మారడంతో విధి లేని పరిస్థితుల్లో రహదారి పక్కన డంపింగ్ చేయాల్సి వస్తుందంటూ గ్రామస్తులు నిస్తేజం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది ఇప్పటికైనా స్పందించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి



ఎరువులను తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటే కనిపెట్ట పంచాయతీకి చెందిన పలువురు కోరుతున్నారు.

# పింక్ సఖీ శారీ వాక్ పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

స్థానిక ది పార్క్ హెటల్ నందు శుక్రవారం ప్రప్రధమంగా ఆంధ్రప్రదేశ నందు పింక్ సఖి శారీ వాక్ నకు సంబంధించిన పోస్టర్ ను విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి లాంఛనంగాఆవిష్కరించారు. ఈ పోస్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం పత్రికా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.ఎస్. ఆనంద్, గురుద్వార సత్ సంగత్ అధ్యక్షులు, డాక్టర్ ఆదిత్య, హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, ఫర్జానా బేగం, ఫౌండర్ -ఫిట్ విత్ ఫ్యాబ్, డాక్టర్ మీనాక్షి అనంతరామ్, వైస్ ప్రెసిడెంట్, రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ ఆర్ఎంటి), గుర్మీత్ కోహ్లీ, డైరెక్టర్-ప్రాజెక్ట్స్ ( ఆర్ ఎం టి ) మొదలైన ప్రముఖులు కార్యక్రమం (ఈవెంట్) స్పాన్సర్ చేస్తున్నవారితోపాటుగా అనేకమంది ఇతరులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ఇటువంటి విశిష్ట కార్యక్రమం నిర్వహణకు చొరవ చూపినందుకు చాల సంతోషంగా ఉంది అన్నారు. క్యాన్సర్ గురించి మహిళలకు అవగాహ కల్పించే కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులను ఆమె ప్రశంసించారు. క్యాన్సర్ అవగాహన కల్పించు ఇలాటి కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహాయసహకారాలు అందిస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ ( ఆర్ఎంటీ ) వారు రౌండ్ టేబుల్ లేడీస్ సర్కిల్ ఇండియా వారి సహకారంతో ఈ పింక్ సఖి శారీ వాక్ కార్యక్రమాన్ని16 ఫిబ్రవరి, 2025 ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ మాసోత్సవం సందర్భంగా మహిళలకు క్యాన్సర్లపై అవగాహన కలిగించుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ఆరోగ్య శాఖ, సీఎంఆర్ గ్రూప్, హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, ప్రముఖ ఆంకాలజిస్టులు, అనేక కార్పొరేట్ సంస్థలు, సామాజిక సంస్థలు తమ మద్దతును అందిస్తున్నాయి. ఈ పింక్ శారీ వాక్ నందు పాల్గొనుటకు అందరూ శారీవాక్ .పింకసఖీ .కామ్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు అభ్యర్థించారు. ఇందుకోసం నమోదు చేసుకోవడంలో ఏదైనా ఇబ్బంది ఉంటే, రఘురామ్ 9533110061 లేదా వీరరాజు 9348623225 సంప్రదించగలరన్నారు. రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ 16 ఏళ్ల క్రితం స్థాపితమై వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని ముఖ్యంగా క్యాన్సర్ అవగాహన, కౌన్సెలింగ్, పాలియేటివ్ మెడికల్ క్లొనింగ్ రంగాలలో సామాజిక అభ్యున్నతి, మహిళా సాధికారతకు కృషి చేస్తున్నాదని . ఇతర కంపెనీలు, సంస్థలు ముందుకు రావాలని తమ వంతు మద్దతును అందించాలని ట్రస్టు కోరుచున్నాదన్నారు.

## ధర్మల్ పవర్ ప్లాంట్ తో యువతకు ఉపాధి

### -వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదు

**ఆమదాలవలస, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్**



వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని టిడిపి నాయకులు పేడాడ జనార్దనరావు అన్నారు. ఆమదాలవలస మండలం శ్రీహరిపురంలో ఆయన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తాజాగా టిడిపి ప్రభుత్వం సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస సమీపంలో థర్మల్ ప్రాజెక్టు నెలకొల్పడాన్ని వ్యతిరేకిస్తున్న వైకాపా నాయకులు అప్పట్లో ఏమి చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ యువతకు ఉపాధి మార్గాలు మెరుగుపరచడానికి థర్మల్ ప్రాజెక్టు నిర్మాణంపై జీర్ణించుకోలేక వ్యతిరేకించడానికి వైకాపా నాయకులు పూనుకుంటున్నారని దయ్యబట్టారు. జిల్లా నుండి వలసలు అరికట్టడానికే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపీ జెన్కో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పై భూసేకరణ పనులు మొదలుపెట్టిందని, ముఖ్యంగా 2013 భూ చట్టం ప్రకారం బాధితులకు, నిర్వాసితులకు రెండు రెట్లు అధికంగా ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇది ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై నేరుగా ప్రభుత్వం జోక్యం చేసుకోవడం వల్ల దళారులు వ్యవస్థ ఉండదని బాధితులకే నేరుగా వారి పేర్లే నష్టపరిహారం పడుతుందని, ఇంతటి మేలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారని, ప్రజలు సహకరించాలని కోరారు. న్యాయవాది కంచరాన మురళీధర్ , శీపాన వెంకట్రావు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో



**సారవకోట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

సారవకోట ఊర చెరువు వెంకటాపురం గ్రామంలో ఉన్న చెరువులను ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ శుక్రవారం పనులను పరిశీలించారు రోజుకి 300 రూపాయలు గిట్టుబాటు అయ్యే విధంగా పనులు చేసుకోవాలని వేతనదారులకు తెలియజేశారు ఈ తనిఖీల్లో పిఓపిఆర్డి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ ఎంఈ సర్వే చేసిన ఎంపీడీవో

**సారవకోట, జనవరి 7, మేజర్ న్యూస్:**

మండలంలో పలు గ్రామాల వ్యాపారస్తుల వద్దకు వెళ్లి చేసిన వ్యాపారాలను గుర్తించి అడిగి తెలుసుకుని ఎం ఎస్ ఎం ఈ సర్వే కొనసాగిస్తున్నారు ఈ సర్వేలో ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



## శ్రీ కోదండ రాముని ఆలయ 12వ వార్షిక యాత్ర మహోత్సవాలు

**సారవకోట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**



మా యొక్క వలస గ్రామం అలుదు పంచాయతీ లో శ్రీ కోదండ రామ ఆలయం 12వ వార్షిక యాత్ర మహోత్సవాలు ఏడవ తేదీ శుక్రవారం శనివారం ఆదివారం మూడు రోజులు కొనసాగుతున్నాయి వినోద కార్యక్రమాలు శుక్రవారం శివ భాగవతం శనివారం మెగా డాన్స్ ఈవెంట్స్ ఆదివారం సీతారామ కళ్యాణం సాంస్కృతిక సాంఘిక నాటక రంగం కళా ప్రదర్శనలు కళాకా రులచే రాత్రి నిర్వహించబడును ప్రత్యేక పూజా కార్యక్రమాలు పురో హితులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడు తున్నాయి శనివారం దీపారాధన కార్యక్రమము వైభవంగా జరుగును ఆదివారం మధ్యాహ్నం అన్నసం తర్పణ కార్యక్రమము నిర్వహిం చబడును కార్యక్రమాలన్నీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కొనసాగుతాయి.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి యాత్ర మహోత్సవాలు

**సారవకోట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

చీడిపూడి గ్రామం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం యాత్ర మహోత్సవాలు నేటి నుండి ఐదు రోజులుగా కొనసాగుతాయి వినోద కార్యక్రమాలు సాంఘిక సాంస్కృతిక నాటక రంగ కళా ప్రదర్శనలు కళాకారులచే ప్రదర్శింపబడును ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు పీసపాటి రామానుజాచార్యులు నిర్వహిస్తారు ఆలయ ధర్మకర్త అనువంశీయులు గేదెల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించబడును.

## పాము కాటుతో రైతు మృతి

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

మండలములోని కొత్తమార్ల పల్లి గ్రామానికి చెందిన గోగాధ రమణ (54) అనే రైతు పొలంలో పాము కరిచి మృతి చెందాడు ఎల్ కోట పోలీసులు అందించిన సమాచారం మేరకు మృతుడు రమణ ఎల్ కోట మండలములో గల ఒక ప్రవేటు కంపెనీలో డైలీవేజి కార్మికునిగా పనిచేస్తున్నాడు అయితే అతని కి గ్రామానికి దగ్గరలో గల పొలం లో గల మినప చేనుకు క నీరు పెట్టేందుకు గురువారం సాయంత్రం సమయములో వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పాము కాటుకు గురి అయ్యాడని పాము కరిచింది అని కేకలు వేయిడముతో అతని తమ్ముడు గ్రామస్తులు స్పందించి మొదట ఎల్ కోట హాస్పిటల్ కి అక్కడి నుంచి ఎస్ కోట సి ఎచ్ సి కి అక్కడ నుంచి విశాఖ కె జి ఎచ్ కి తరలించి చికిత్స అందించిన బ్రతకలేదు అని మృతిని భార్య గోగాడ మంగ పిర్యదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు మృతినికి ఒక పాప వుంది దీనితో గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయి సంపూర్ణ ఆరోగ్యం తో వుండి కుటుంబానికి ఏ లోటు రాకుండా చూసుకునే భర్త చనిపోవడముతో భార్య పిల్లలు బోరున విలపిస్తున్నారు గ్రామ సర్పంచ్ గోగాధ సత్యం ఇతర పెద్దాలు మృతని కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపం తెలిపారు అలాగే లింగం పేటలో శుక్రవారం ఒక వివాహితను నాగు పాము కాటు వేసింది ఆమె ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది

## నేడు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రాక



విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్:

భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈనెల 8న జిల్లాకు రానున్నట్టు జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. మాజీ ఉప రాష్ట్రపతి శనివారం ఉదయం 8-20 గంటలకు విశాఖ నుంచి కొత్తవలస చేరుకుంటారని వెల్లడించారు. ఉదయం 10-20 గంటలకు మంగళపాలెంలోని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టుకు చేరుకొని డాక్టర్ విజయశ్రీ పల్లేటివ్ కేర్ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. అనంతరం గురుదేవా ట్రస్టు 26వ వార్షికోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు మంగళ పాలెం లో బయలుదేరి విశాఖ చేరుకుంటారు. మాజీ ఉప రాష్ట్రపతి జిల్లా పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై సమన్వయ అధికారిగా డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు అధికారి ఏ.కళ్యాణ చక్రవర్తిని నియమించారు.

# డాక్టర్ శోభాదేవి సస్పెన్షన్

అనకాపల్లి పట్టణం, ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్:



ప్రసూతి శస్త్రచికిత్సలు చేయడానికి గర్భిణుల కుటుంబాల నుంచి లంచం వసూలు చేస్తున్న వైద్యురాలిపై సస్పెన్షన్ వేటుపడింది. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో గైనిక్ సివిల్‌సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ శోభాదేవి శస్త్రచికిత్సలు చేయడానికి రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని కలెక్టర్ విజయకృష్ణన్‌కి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గతనెల 25న కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో బాలింతలతో మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతున్నాయో అడిగితెలుసుకున్నారు. శస్త్రచికిత్సలు చేయడానికి డబ్బులు ఎవరైనా అడిగారా అని వార్డులో అందరినీ అడిగారు. వీరంతా సేవలు బాగానే అందుతున్నాయని సమాధానం ఇచ్చారు. ఇద్దరు వ్యక్తులు తమవద్ద శస్త్రచికిత్సకు డబ్బులు తీసుకున్నారని వీడియోలతో సహా ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ సంబంధిత వైద్యురాలు శోభాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను సస్పెండ్ చేయాలని సిఫార్సు చేశారు. ఈ మేరకు శోభాదేవిని సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు పి4 విధానం

### -నిరుపేదలను గుర్తించేందుకు సర్వే-జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 07 ( మేజర్ న్యూస్ ):

స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధానంతో కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు, జిల్లా అధికారులు, ఎంపిడిఓలతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉగాది పర్వదినం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, దీనికి సమాయత్తం కావాలని కోరారు. స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికోసం ప్రతీ నియోజకవర్గానికీ ఒక ప్రత్యేకాధికారిని నియమిస్తామని చెప్పారు. జిల్లాలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. సున్నా పేదరికమే లక్ష్యంగా ఉగాదినుంచి అమలు కానున్న పి4 కార్యక్రమం కోసం, సర్వే ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న అతి నిరుపేదల జాబితాలు తయారు చేయాలని చెప్పారు. వారికి అన్నివిధాలా సహాయ సహకారాలను అందజేసేందుకు ఎన్ఆర్ఐలను, ఆర్థికంగా ఉన్నత వ్యక్తులను గుర్తించి, వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. దీనిపై ఫీడ్‌బ్యాక్ సర్వే కూడా జరుగుతుందని, జిల్లా నుంచి సుమారు లక్ష మందికి పైగా ఈ సర్వేలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఎంఎస్ఎంఈ సర్వేపై కలెక్టర్ సమీక్షించారు. ఈ నెలాఖరు నాటికి ఈ సర్వే పూర్తి కావాలని ఆదేశించారు. దీనికోసం సచివాలయ సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 10 జిల్లాలో జరగనున్న నులిపురుగుల నివారణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దీనిలో భాగంగా 19 ఏళ్ల లోపు పిల్లలందరిచేతా తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించాలని చెప్పారు. మధ్యాహ్నం భోజనం చేసిన 30 నిమిషాల తరువాత మాత్రలను మ్రింగించాలని, మిగిలిపోయిన వారికోసం మళ్లీ 19 తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. సిపిఓ పి.బాలాజీ మాట్లాడుతూ పి4 కార్యక్రమం, సర్వే, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన గురించి వివరించారు. గ్రామసభలను నిర్వహించి వివిధ వర్గాలకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి, వారిని కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. సర్వే 22వ తేదీలోగా పూర్తి చేయాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకోసం రూపొందించిన సుగమ్య యాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సిన అంశాలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జెసి సేతు మాధవన్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి తెదేపా లోకి చేరికలు

విజయనగరం టౌన్ , ఫిబ్రవరి7 ( మేజర్ న్యూస్ ):



విజయనగరం పట్టణం 3వ డివిజన్ బిట్ 1 కు చెందిన వైకాపా నాయకుడు రాయితి లక్ష్మణ్ తో పాటు 50 కుటుంబాలకు చెందిన వారు శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నేటితో మద్యం షాపులు దరఖాస్తు గడువు ముగింపు

సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని కల్లుగీత ఉపకులాలకు కేటాయించబడిన మద్యం షాపులు దరఖాస్తు నేటి తో ముగిస్తుందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు . హౌత్సాహకవంతులైన దరఖాస్తుదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని , 10 వ తారీఖున లాటరీ ద్వారా షాపు కేటాయించబడును అని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోని పోర్టు స్టేడియంలో 'స్నో స్టేషన్ '

### - ప్రారంభించిన చైర్మన్ డాక్టర్ మదియాన్ అంగముత్తు



విశాఖఫిబ్రవరి 07,మేజర్ న్యూస్:

రాష్ట్రంలోనే తొలిసారిగా విశాఖలోని పోర్టు స్టేడియంలో మంచుతో కూడిన 'స్నో స్టేషన్ ' ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పోర్టు చైర్మన్ డాక్టర్ మదియాన్ అంగముత్తు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో ఏర్పాటుచేసిన 'స్నో స్టేషన్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలోని టైప్ -1 అయినటువంటి బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి నగరాలలో స్నో స్టేషన్లు ఉన్నాయన్నారు. టైప్ -2 సిటీలో ఇవి లేవని, తొలిసారిగా రాష్ట్రంలోని విశాఖ నగరంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీని ఏర్పాటుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని వెల్లడించారు. కాశ్మీర్ డార్జిలింగ్ వంటి మంచి ప్రాంతాలకు వెళ్లకుండానే ఇక్కడే మంచు అందాలను తిలకించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ స్నో స్టేషన్ సందర్శించే వారికి మంచు కొండల్లో పర్యటించే అనుభూతి కలుగుతుందన్నారు. సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా టెంపరేచర్ -5 నుండి -8 డిగ్రీలు ఉండేలా మెయింటైన్ చేస్తున్నామని ఆయన తెలిపారు. తప్పనిసరిగా విశాఖ వాసులతోపాటు, రాష్ట్రంలోని ప్రజలు కూడా ఈ స్నో స్టేషన్ సందర్శించి కొత్త అనుభూతిని పొందుతారని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా టూరిస్టులు ఇటువంటి ప్రదేశాల్లో ఎంజాయ్ చేయడానికి ఇష్టపడతారన్నారు. ప్రారంభ కార్యక్రమంలో విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, పోర్టు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ కోర్సులో 100మందికి ఫీజు డిస్కౌంట్

## -శ్రీచైతన్య అకాడమీ ప్రకటన




విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :

శ్రీచైతన్య అకాడమీలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీలోపు చేరే తొలి 100మంది విద్యార్థులకు ఫీజులో 50శాతం రిబేటు ఇవ్వనున్నట్టు ఆ సంస్థ బిజినెస్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ప్రిజమ్ కళాశాల సమీపంలో జరిగిన అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తమ వద్ద ఏళ్లపాటు అనుభవం ఉన్న నిపుణులు పిల్లలకు ఐఐటీ, జేఈఈ, నీట్ పోటీ పరీక్షలతో పాటు ఏ స్కూల్‌లో అయినా 8వ తరగతి ఇంటర్ వరకు చదువుతున్న పిల్లలకు ఫౌండేషన్ క్లాసులు చెబుతున్నారన్నారు. ఉదయం నీట్, సాయంత్రం ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ క్లాసులుంటాయని, ఏసీ తరగత గదులు, ఎల్ఈడీ స్క్రీన్లు తమకు ప్రత్యేకమన్నారు. ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో పేరొందిన శ్రీచైతన్య సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీచైతన్య అకాడమీ..పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, వారికి పూర్తి శిక్షణ ఇవ్వడమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో సంస్థ అకడమిక్ డీన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, రీజినల్ ఆపరేషన్స్ హెడ్ శ్రీకాంత్, బ్రాంచ్ హెడ్ అరుణ్ స్వరూప్, సేల్స్, అకడమిక్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు కి కృతజ్ఞతలు

### -మండలాలు, పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు





పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మండలం, పట్టణ అధ్యక్షులు ను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సూచనల మేరకు పార్వతీపురం రూరల్, సీతానగరం, బలిజిపేట మండలాలు పార్వతీపురం పట్టణానికి పార్టీ అధ్యక్షులను నియామకం చేస్తూ కేంద్ర కార్యాలయం పత్రికా ప్రకటన నిన్న విడుదల చేసిన విశయం తెలిసినదే. ఈ శుభ సందర్భంగా పార్వతీపురం పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్వతీపురం మండలం పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, సీతానగరం మండలం పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు బలిజిపేట మండలం పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణలు నేడు మాజీ ఎమ్మెల్యే జోగారావు ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని తమకి పార్టీకి సేవచేసుకునే గొప్ప అవకాశం మళ్ళీ కల్పించిన అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూన్నమని తెలిపారు.పుణః నియామకం కాబడిన వారందరికీ పేరుపేరునా స్థానిక మాజీ ఎమ్మెల్యే జోగారావు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికే భవిష్యత్లో మంచి గౌరవం లభిస్తుంది అని అలానే ఆయా మండలాలు పట్టణంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు మీరందరూ శక్తివంతం లేని కృషి చేస్తూ మళ్ళీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి తీరే వరకు ప్రజా క్షేత్రంలో విశ్రమించని పోరాటం చేయడానికి అందరూ సంయుక్తమై పార్టీ కేడర్ను కలుపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాధరావు, బంకురి రవి, మాజీ ఆత్మ చైర్మన్ యాంద్రాపు తిరుపతిరావు, ఎంపీటీసీ బడే రామారావు, నాయకులు వాసుదేవరావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లా ఆశావాహ జిల్లాల్లో అగ్రస్థానంలో ఉండాలి







పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లాను దేశంలోని ఆశావాహ జిల్లాల్లో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆశావాహ జిల్లాల విభాగంలో జిల్లాకు ప్రధానమంత్రి అవార్డు రావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గత త్రైమాసికంలో భామిని బ్లాక్ దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఇదే స్ఫూర్తిని బ్లాక్‌తో పాటు జిల్లాలోనూ కొనసాగించాలన్నారు. నీతి ఆయోగ్ మార్గదర్శకాలు, సూచికల ప్రకారం పనులు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగంలోని పనులను పరిగణనలోకి తీసుకోవచ్చని ఆయన అన్నారు. గిరిజనులు ఉత్పత్తి చేసే పసుపు, చింతపండు, కొండ చీపుర్ల ఉత్పత్తులకు మార్కెటింగ్, బ్రాండింగ్, ప్యాకింగ్ చేయడం జరుగుతోందని తద్వారా వారి జీవనోపాధి మెరుగుపడుతుందని ఆయన ఉద్బోధించారు. అంగన్‌వాడీ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు బాలామృతం అందజేస్తున్నామని, మరే రాష్ట్రంలోనూ పంపిణీ చేయని నాణ్యమైన వస్తువులను అందిస్తున్నామని తెలిపారు. యువత ఉన్నత విద్య, ఉద్యోగాలకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేశామన్నారు. పార్వతీపురంలో రూ.3 కోట్లతో ఇన్నోవేటివ్ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని జాతీయ స్థాయిలో పోటీ పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలిమ్ కో (%యా×వీ-జఉ%) సహకారంతో వికలాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందజేస్తున్నామని, స్థానిక ప్రజల స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక అవగాహన శిబిరాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని అ

# రహదారి భద్రత పై చర్యలు చేపట్టాలి

### -పార్వతీపురం ఆర్ టి సి డిపో మేనేజర్ ఈ. ఎస్. కె.దుర్గ

పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :

రహదారి భద్రత పై చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఆర్ టి సి డిపో మేనేజర్ ఈ ఎస్ కె దుర్గ పిలుపునిచ్చారు.రహదారి భద్రతా మాసోత్సవాలు, బాగంగా, నేటి దినం శుక్రవారంన జిల్లా రవాణా శాఖాధికారి టి దుర్గా ప్రసాద రెడ్డి ఆదేశాల ప్రకారం యన్ రమేష్ కుమార్, ఏ వర ప్రసాద్, సహాయ ఇంధన శకట తనిఖీ దారులు (ఏ యం వి ఎల్ ఎస్ ), డా .పి నారాయణ రావు, మెడికల్ ఆఫీసర్ మరియు పార్వతీపురం ఆర్ టి సి డిపో మేనేజర్ శ్రీమతి ఈ ఎస్ కె దుర్గ యితర రవాణా శాఖ %డ% ఏ పి ఎస్ ఆర్ టి సి డిపో సిబ్బంది తో పార్వతీపురం ఆర్ టి సి డిపో లో రహదారి ప్రమాదాలపై ఆర్ టి సి డ్రైవర్స్, కండక్టర్స్, సిబ్బందికి వర్స్ మరియు పాదదారులకు అవగాహన కల్పిస్తూ మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ ఈ క్రింది రోడ్డు భద్రత ఆఫెన్సెస్ లవలన జరిగే రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ వాహనాలు పై అధిక లోడ్,మద్యం సేవించి వాహనంను నడపరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనమును నడపరాదని సూచించడం జరిగింది.గుడ్ సమరటిన్ %డ% గోల్డెన్ హావర్ గురుంచి అవగాహన కల్పించుట జరిగింది.రోడ్ మలుపుల లో డ్రైవ్ చేసేటప్పుడు తీసుకొవలసిన్ జాగ్రత్తలు గూర్చి తెలియ చేయడమైనది. ప్రతి 6 మాసాలకు ఒక సారి కంటి మరియు ఆరోగ్య పరీక్షలు చేసుకోవలసినదిగా ఆర్ టిసిడ్రైవర్స్కుతెలియచేయదమైంది.ఎవరైనా అనుమానితులు మాదకద్రవ్యాలను బస్సులలో రవాణా చేసినచో వారిని గుర్తించి సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియ పరచవలనని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్ కుమార్, యం వి ఇన్స్పెక్టర్,ఏ వరప్రసాద్ అసిస్టెంట్ యం వి ఇన్స్పెక్టర్ డా! పి. నారాయణరావు రోడ్డు సేఫ్టీ వైద్యాధికారి,రవాణా శాఖకు సంబంధిన కానిస్టేబుల్, హెూం గార్డ్స్ ఏ పి ఎస్ ఆర్ టి సి డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ వినియోగదారులకు భారం తగ్గించేందుకే సూర్య ఘర్ పథకం దోహదం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:

గృహ వినియోగదారులకు విద్యుత్ భారం తగ్గించేందుకు కేంద్రం పీఎం సూర్య ఘర్ పథకం అమలుచేస్తుందని వెలుగు ఎసి బంగారమ్మ చెప్పారు. నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో విఓఎలకు సూర్య ఘర్ యోజన పథకంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ పథకంపై రూ.30 వేల నుంచి రూ.78 వేల వరకు రాయితీ ఉంటుందన్నారు.ఒక కిలోవాట్ సోలార్ రూఫ్ టాప్ వ్యయం రూ.70 వేలు కాగా, ఇందులో రూ.30 వేలు కేంద్రం రాయితీగా ఇస్తుంది. రెండు కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ రూ.1.40 లక్షలు అయితే, రూ.60 వేలు రాయితీ ఇస్తుందన్నారు. మూడు కిలోవాట్ల సామర్థ్యం ఉన్న రూఫ్‌టాప్ ఏర్పాటుకు రూ.1.95 లక్షలు కాగా రూ.78 వేలు రాయితీగా ఇస్తారని చెప్పారు. లబ్ధిదారుడి వాటా 10 శాతం పోగా... మిగిలిన మొత్తాన్ని 7 శాతం వడ్డీపై బ్యాంకుల నుంచి రుణంగా అందిస్తారని చెప్పారు. సూర్య ఘర్ యోజన పథకంపై గ్రిడ్ ఎడ్జ్ వర్క్ లిమిటెడ్ అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజర్ వెంకటేశ్వరరావు డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఎంలు పద్మ, గీత మేనేజర్ నాయుడు, సిసిలు పాల్గొన్నారు.

## శైలజనాథ్ పార్టీ వీడడం అధిష్టానం నిర్లక్ష్యమే- జి ఏ నారాయణరావు

విశాఖపట్నం, మేజర్ న్యూస్:



డాక్టర్ శైలజనాథ్ పార్టీ వీడడం అధిష్టానం నిర్లక్ష్యమేనని,పిసిసి పదవి నుంచి తప్పించిన తర్వాత సుమారు మూడు సంవత్సరాలు ఖాళీగా ఉంచారని ఆయన లాంటి వ్యక్తి మరలకాంగ్రెస్ లో తయారవ్వటం కష్టమే అని రాష్ట్రకాంగ్రెస్ సీనియర్ నాయకులు. మాజీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ జి ఏ నారాయణరావు అన్నారు.శైలజనాథ్ మేధావి కాదు మాస్ లీడర్ అని కాంగ్రెస్ పార్టీకి మేధావులతోటే ముప్పుని పని చేసే వ్యక్తులకి కాంగ్రెస్ పార్టీలో పని లేదురాష్ట్రంలో అత్యధిక సభ్యత్వలుచేయించిన వ్యక్తులు ప్రజల్ని ప్రభావితం చేసిన ఉద్యమ నాయకులు సీనియర్లు కూడా నేటి కమిటీలో లేరని ఇదే ట్రెండ్ కొనసాగితే కాంగ్రెస్ పార్టీ మరింత నష్టాన్ని చవి చూడవలసి వస్తుందని మేధావులను చెప్పుకుంటున్న వాళ్ళు తమ కులం వాళ్లకి పదవులు టికెట్లు ఇప్పించుకునే ప్రయత్నంలో రాహుల్ గాంధీ ఆశయాలను చంపేస్తున్నారన్నారు

# గురుకులంలో మలేరియా కలకలం

## - విశాఖ కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినులు - పాఠశాల ముందున్న గోతిలో మురికినీరు




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల పట్టణంలోని వేణుగోపాలపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మలేరియా కలకలం రేపింది. ఇప్పటికే ఇద్దరు విద్యార్థునులు మలేరియా బారిన పడడంతో చికిత్స కోసం విశాఖ కెజిహెచ్ కి తరలించారు. అలాగే మరికొందరు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. సంక్రాంతి సెలవుల అనంతరం ఈ పాఠశాలలో జ్వరాల తీవ్రత ఎక్కువైనట్లు సమాచారం. పాఠశాల ముందున్న గోతుల్లో ఎక్కువ స్థాయిలో మురుగునీరు నిల్వ ఉండటం, దోమలకు నిలయంగా మారింది. ఈ మురికి నీరే జ్వరాల తీవ్రతకు కారణంగా తెలుస్తోంది. పరిస్థితి గమనించిన వైద్యారోగ్యశాఖ అధికారులు తాజాగా పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షల నిమిత్తం విద్యార్థుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఒక పక్క జ్వరాలు విజృంభించడం మరో పక్క మార్చి1వ తేది నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థునులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ సెలవులకు ఇంటికి వెళ్లి వచ్చిన ఇద్దరు విద్యార్థినులకు మలేరియా జ్వరాల బారిన పడినట్లు చెప్పారు. వారిద్దరూ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని, ఆరోగ్యం కుదుటపడిందని తెలిపారు.

# ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఎస్ ఐ జె. తారకేశ్వరరావు

**బాడంగి, ఫిబ్రవరి 7,ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్)**



ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ ను కఠినంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు మేరకు పకడ్బందీగా అమలు చేస్తున్నామని అదేవిధంగాఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని బాడంగి మండలంలో ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకుముసుగులు వేసే విధంగా పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు గ్రామాల్లోశాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ప్రజల దృష్టిలోకి వస్తే వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేరులను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మత్తు పానీయాలు గంజాయి, డ్రగ్స్, సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# గుండె సంబంధిత వ్యాధులపై జాగ్రత్తలు వహించండి.

## -50 పడకల ఆసుపత్రి ఇన్చార్జి, డాక్టర్ శ్రీ లక్ష్మి.

**కె.కోటపాడు, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్)**



గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధులపై ప్రజలు అవగాహన చేసుకోవాలని మండల కేంద్రం కే. కోటపాడు 50 పడకల ఆసుపత్రి ఇన్చార్జి, డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజలు గుండె, చాతి, సంబంధించి వ్యాధులు అప్రమత్తంగా ఉండాల న్నారు. ప్రస్తుత కాలంలో ఫలానా వయసులని కాకుండా చిన్నవారికి, పెద్దవారికి గుండెపోటు సమస్యలతో బాధపడుతున్నారని శ్రీ లక్ష్మి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, చాతిలో ఎలాంటి నొప్పి కలిగిన అది ఆ రోగికి ఒక గంటలోపు గోల్డెన్ అవర్ గా భావించాలని అన్నారు. ఎలాంటి గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్న వెంటనే ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లయితే నొప్పి మోతాదును బట్టి గుండెపోటు నిర్ధారణ అయితే తక్షణమే ఆరోగ్య శ్రీ ఉచితంగా 45 వేల రూపాయల ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడవచ్చునని శ్రీలక్ష్మి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్స్ కోటేశ్వరరావు, ప్రశాంత్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు.

**నర్సీపట్నం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్:**



నర్సీపట్నం పట్టణ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాము. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేసిన సుమారు 45 వాహనదారులను గుర్తించి, పట్టుకొని వారందరినీ టౌన్ పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి ట్రాఫిక్ అవేర్నెస్ పై కౌన్సిలింగ్ ఇచ్చి, రాష్ డ్రైవింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వాటి వలన కలిగే ప్రమాదాలను నష్టాలను వివరించి భవిష్యత్తులో అటువంటివి చేయకూడదని అలా చేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వారు చేసినటువంటి ట్రాఫిక్ వైలేషన్స్ మేరకు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానా విధించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలు పోతున్నాయని అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలో అందరూ తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.

# ఆర్టీసీ నిర్లక్ష్యానికి ఫారెస్ట్ ఉద్యోగి దుర్మరణం

**నర్సీపట్నం, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :**



ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఫారెస్ట్ ఉద్యోగి దుర్మరణం చెందాడు. నర్సీపట్నం ఆర్టీసీ ఉద్యోగులు కొంతమంది నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి బాధ్యతగా పనిచేయాలని తెలిసినప్పటికీ పట్టించుకోకుండా వ్యసనలకు బానిసలు అయిన డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రమాదాలకు కారణంగా తయారయ్యారు . వీరి చేసిన పొరపాటు వలన కొంతమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నర్సీపట్నంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫారెస్ట్ ఉద్యోగి దుర్మరణం చెందాడు. కొయ్యూరు మండలం మర్రిపాక సెక్షన్ ఆఫీసర్గా పని చేస్తున్న ఆర్.పొట్టన్న నర్సీపట్నంలో నివాసముంటున్నాడు. ఉదయం విధులకు బయలుదేరే క్రమంలో నర్సీపట్నం కృష్ణాపేలస్ వద్ద ఆర్టీసి బస్సుఢీకొట్టింది. దీంతో ఆర్టీసి బస్సు వెనుక చక్రాలు ఆయనపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి టౌన్ గోవిందరావు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పరికరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఎం ఉషారాణి



**మునగపాక ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం సుమారు 40 లక్షల విలువచేసే సర్జికల్ మెటీరియల్ శుక్రవారం ప్రభుత్వాసుపత్రికి వచ్చాయి, వీటిని స్థానిక ఎంపీడీవో ఎం ఉషారాణి పరిశీలించి ప్రారంభించారు, చిల్డ్రన్ వార్మింగ్ బెడ్, బెడ్స్, ల్యాబ్ పరికరాలు, వెంటిలేటర్లు, తదితర సర్జికల్ మెటీరియల్స్ హాస్పిటల్ కి వచ్చినట్లు పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ వి విమలగిరి తెలిపారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆర్ దేవకాంతం, ఈవోఆర్డి ఎం సోమరాజు,ఏవో ప్రసాద్, హెచ్ వి మల్ల నాగేశ్వరరావు, సీతా మహాలక్ష్మి, పీహెచ్ఎన్ అనురాధ,స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ఏఎన్ఎంలు, దేవకి, రేవతి, గుణ లక్ష్మి, మణిరత్నం, తదితరులు పాల్గొన్నారు

# ఎం.ఎస్.ఎం.ఈ ల సర్వే లక్ష్యాలు సాధించాలి.

## -జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్.



**గుమ్మలక్ష్మీపురం,ఫిబ్రవరి 7,(మేజర్ న్యూస్).**

జిల్లాలో చేపడుతున్న ఎంఎస్ఎంఈ ( సూక్ష్మ, చిన్న, మరియు మధ్య తరహా సంస్థలు ) సర్వే సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిఎం వలన సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు ఐదు ఎం.ఎస్.ఎం.ఈల సర్వే చేయాలన్న లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆ దిశగా సర్వే జరగాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. జియ్యమ్మవలస మండల తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అక్కడ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎం.ఈల సర్వేపై వివరాలను సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ తేల్చిచెప్పారు. చేపడుతున్న సర్వేలో సమగ్ర వివరాలు ఉండాలని, లక్ష్యాలు కన్నా ఎక్కువ సర్వే చేయగలగాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధానమంత్రి జన్ మన్, లే అవుట్లలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహ నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారులను చైతన్యపరచి గృహాలు నిర్మించుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. తొలుత బీజేపురంలోని లోతువానివలసలో రూ. 80 లక్షలతో ప్రారంభించనున్న రహదారి పనులను కలెక్టర్ పరిశీలించి, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజినీర్లకు, గుత్తేదారునికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో తహశీల్దార్, ఉప కార్య నిర్వాహక, సహాయ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు పెండింగ్ ఉండరాదు.

## -జియ్యమ్మవలస రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్.



**గుమ్మలక్ష్మీపురం. ఫిబ్రవరి 7,(మేజర్ న్యూస్).**

ప్రజలకు అవసరమైన రెవెన్యూ సంబంధిత సేవలను పెండింగ్ లో ఉంచకుండా నిర్ణీత వ్యవదిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జియ్యమ్మ వలస తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మ్యూటేషన్ల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రెవెన్యూ సేవలు అందించడంలో సిబ్బంది ఉన్న పరిజ్ఞానంపై ప్రశ్నించారు. సరైన సమాధానం రాకపోవడంతో కొంత అసహనాన్ని వ్యక్తం చేశారు. పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తుగా గ్రామాల్లో తాగునీటి బోరు బావులు పనితీరు పరిశీలించాలని, జల జీవన్ మిషన్ క్రింద చేపడుతున్న ఇంటింటికి తాగునీటి కులాయిల పనులను వేగవంతం చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. జన్ మన్ ప్రధానమంత్రి గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇల్లు నిర్మాణాలకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. రబి సీజన్ వరి పంట సాగు,నీటి లభ్యత, దిగుబడి విషయాలను వ్యవసాయ అధికారులను అడిగి ఆరా తీశారు. (ఎమ్ ఎస్ ఎమ్ ఈ ) పరిశ్రమల సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా క్షేత్ర స్థాయిలో పక్కాగా సమాచారాన్ని సేకరించాలని గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమగ్ర సర్వేను పర్యవేక్షించాలన్నారు. అనంతరం పల్లె పండుగ క్రింద సిగబడి నుంచి లోతువాని వలస వరకు సుమారు కోటి 40 లక్షల రూపాయలతో మంజూరైన రహదారి పనులు ఇప్పటి వరకు మొదలు కాకపోవడంతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులపై ఒకంత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కాకపోతే నిధులు వెనక్కి తరలిపోయే ప్రమాదం ఉందని, నిర్లక్ష్యం వహించిన వారికి ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తక్షణమే రహదారి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈయన వెంట మండల ఇన్చార్జి తాసిల్దార్ రెడ్డి పకీరు, ఎంపీడీవో ఎస్. రమేష్, పంచాయతీరాజ్ జే ఈ ఎం.పార్థసారథి, గ్రామ సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎల్ సి సి వేదికలో సమస్యలు పరిష్కారం- తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు



**మునగపాక ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎం ఎల్ సి సి కార్యక్రమం నిర్వహించారు తహసిల్దార్ ఎస్ రాజమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఎస్ఐ పి ప్రసాదరావు ల పర్యవేక్షణలో దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను ఇరువురు పార్టీలను పిలిపించి , కౌన్సిలింగ్ అవగాహన కల్పించి రాజి అయ్యే మార్గదర్శంగా కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు, ప్రతి శనివారం జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం పంచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వి శేషుబాబు, ఏఎస్ఐ దొర, రీ సర్వే డిటి పడాల్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఇరు వర్గాల ప్రజలు పాల్గొన్నారు

# 10 న జాతీయ డి వార్మింగ్ డే: ఎంపిడిఓ భాస్కర రావు

## -నులి పురుగుల దినోత్సవమును శత శాతం సక్సెస్ చేయాలి.!

## -వైద్య,విద్య,శిశు సంక్షేమ, పిఆర్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్.**



ఈనెల 10వ తేదీన జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలో 29 గ్రామ పంచాయతీలలో విస్తృతంగా నులిపురుగుల మాత్రలను పంపిణీ చేయాలని వైద్య, విద్య, మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల అధికారులును మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు కోరారు. శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో " ప్రిపరిటరీ" సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భాస్కరరావు మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీన "డి వార్మింగ్ డే" సందర్భంగా నులి పురుగుల " అల్బెండ్ జోల్ " మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని 19 ఏళ్లు లోపు ఉన్న వారందరూ ఈ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత అరగంట వ్యవధిలో వేసుకోవాలని అన్నారు. 10వ తేదీన మిగిలిపోయిన వారికి 17వ తేదీన మాత్రలు వేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నులిపురుగుల దినోత్సవంను మండలంలో శాతం జరిగేటట్లు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజలందరితో పాటు మండలం లోని అన్ని పాఠశాలలు,కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులందరికీ బడి బయట ఉన్న 19 ఏళ్ల లోపు ఉన్న వారందరికీ విధిగా మాత్రలు పంపిణీ చేయాలని తెలియజేశారు. మరో పక్క పంచాయతీ కార్యదర్శులు ద్వారా విస్తృతంగా ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు వైద్యాధికారుల ద్వారా వైద్య సిబ్బందికి మాత్రలు పంపిణీ పై అవగాహన కల్పించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారుల ద్వారా ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. 10వ తేదీన మధ్యాహ్నం భోజనం తర్వాత 1: 30 నుండి 2:30 మధ్యలో ఈ మాత్రలు వినియోగించాలన్నారు. ఎటువంటి రియాక్షన్ వచ్చిన యెడల 104,108 వాహనాల్లో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. మెరకముడిదాం, గర్భాం, బొండపల్లి పిహెచ్ సిల ద్వారా 86 అంగన్వాడి కేంద్రాల్లో, 76 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, నాలుగు కళాశాలల్లో 7111 మంచి విద్యార్థులకు ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాల బాలికలకు శత శాతం ఆల్బెండ్ జోల్ వేసుకునే విధంగా కృషి చేయాలని ఎంపీడీఓ భాస్కరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యం.చంద్రశేఖర్, పిహెచ్ సి అధికారులు పాల్గొన్నారు.

# అవకతవకలకు పాల్పడిన "వి ఆర్ పి" ని విధులనుంచి తొలగించాలి.

## -సర్పంచ్ మాదల సత్యవతి, ఉపాధి కూలీగ్రామస్తులు,



**కొయ్యూరు : ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :**

కొయ్యూరు మండలం, మర్రివాడు పంచాయతీ, దొడ్డవరం గ్రామంలో ఉపాధి హామీ వి ఆర్ పి కి సర్పంచ్, ఉపాధి కూలీలు, గ్రామస్తుల మధ్య రాజకున్న కార్చిచ్చు నేటికీ రగులుతూనే వుంది. గత సంవత్సరం డిసెంబర్ నెలనుంచి వి ఆర్ పి అవినీతికి పాల్పడుతున్నారని సర్పంచ్, గ్రామస్తులు, ఉపాధి కూలీలు పత్రికా ప్రకటనలు ఇస్తూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు ఇస్తూ వస్తున్నారు.ఈ క్రమంలో సమస్య ఎంతకీ కొలిక్కి రాకపోవడంతో నేడు సర్పంచ్, గ్రామస్తులు, ఉపాధి కూలీలు పత్రికా మిత్రులను ఆశ్రయించి వారి సమస్యలను వివరించారు. వివరాలలోకి వెళితే...... సర్పంచ్ మాదల. సత్యవతి మాట్లాడుతూ.... వి ఆర్ పి విధినిర్వహణలో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారని, ప్రజలనుంచి తీవ్ర ఆరోపణలు అలాగే వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని దీని ప్రకారం వి ఆర్ పి జుర్రా. సత్యన్నారాయణ ని విధులనుంచి తొలగించి వేరే వారిని నియమించాలని పై అధికారులు అయిన "ఎమ్ పి డి ఓ ", ఏ పిడి, ఏ పి ఓ లకు ప్రజా అభీష్టం మేరకు దరఖాస్తు చేస్తున్నామన్నారు. అలాగే ఉపాధి కూలీలు మాట్లాడుతూ..... "వి ఆర్ పి " స్థానికంగా ఉండకుండా అతని బంధువు తో ఇక్కడ విధులు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మాకు సరైన సమయంలో పనులు కల్పించడం లేదని అందువల్ల ప్రస్తుత "వి ఆర్ పి ని " తొలగించి స్థానికంగా వున్న వారు, చదువుకున్న వారు పంచాయతీలో చాలా మంది వున్నారని స్థానికునికి ఇస్తే మాకు న్యాయం జరుగుతుందని డిమాండ్ చేసారు.ఈ సమావేశం లో గ్రామస్తులు మాట్లాడుతూ..... గత సంత్సరం డిసెంబర్ నెలనుంచి ఈ వివాదం ఇలాగే నడుస్తుంటే మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎం చేస్తున్నారు అంటూ విస్మయ్యం వ్యక్తం చేసారు అలాగే ఇన్ని ఆరోపణలు వున్న వి ఆర్ పి ని ఇంకా విధులలో కొనసాగిస్తున్నారు, అధికారులు నిద్రపోతున్నారా? వారు ఉన్నట్టా లేనాట్టా? అంటూ తీవ్ర స్వరం తో జరుగుతున్న వ్యవహారం పై ప్రతిఘటించారు.

# ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం

-అత్యంత వేడుకగా శ్రీవెంకటే శ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం-శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి ఆశీస్సులతో కార్యక్రమం

-ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్,-పూజలు నిర్వహించిన మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రహ్మణ్యం-తోటపల్లి ఈవో వి వి సూర్య నారాయణ వెల్లడి







**గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లిలో వెలసి న స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి నూతన ఆల య%శీ% మరియు, విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత వేడుకగా జరిగింది. ఉదయం సుప్ర భాతసేవ, పురుషసూక్త, శ్రీసూక్త హెూమములు, శాంతిహెూమము, ద్రావిడబంధం, ప్రాయశ్చిత్త హెూమ ములు, కర్ణ కళాన్యాసం, గర్తన్యాస, రత్నన్యాస, ధాతున్యాస, బీజన్యాస, యంత్రప్రతిష్ట,ద్వజ,విగ్రహ శిఖర ప్రతిష్ట మహెూత్సవము విగ్రహ పున: ప్రతిష్ట మరియు కుంభాభిషేక మహెూత్సవ కార్యక్రమం శ్రీపుష్పగిరి పీఠాధి పతులు జగద్గురువులు శ్రీమధభిన వోద్దండ విద్యాశంకర భారతీస్వామి వారి కరకమలములచే నిర్వహించ డం జరిగిందని దేవస్థానం కార్య నిర్వ హణ అధికారి వి వి సూర్యనారాయ ణ వెల్లడించారు. ప్రతిష్టా కార్యక్రమం పాంచరాత్రి ఆగమ విధానముగా బ్రహ్మశ్రీ కొడవగంటి వెంకటనర సింహాచార్యులు బ్రహ్మత్వమున, మరియు వేద హవనములతో, చతు ర్వేద పారాయణములతో తిరుమల తిరుపతి దేవ స్థానం వేద పండితుల సహకారంతో వైదిక మంత్ర అనుష్టా నములతో బ్రహ్మశ్రీ జంధ్యాల జగ న్నాధ శాస్త్రి పర్యవేక్షణలో,ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలా చార్యులు తదితరుల సహకారము తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మరి యు విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రహ్మణ్యం, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజా రావులుతో పాటు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా శ్రీవెంకటే శ్వర స్వామి నూతన ఆలయ మరి యు విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమా లు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో, టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వహించడం జరి గిందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది రాజు, గంట శ్రీధర్ నాయుడు, పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.



# 2.0 పిట్ట కథలేంటి జగన్ రెడ్డి

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ :**



అసెంబ్లీలో అడుగుపెట్టకుండా తప్పించుకు తిరుగుతున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి 2.%ఉ% స్పీడ్ తో వస్తున్నానని సినిమా కబుర్లు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ఆ ల ో చ ` న న ం వి ర వి ం చ ు కో వా ల ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని ధ్వంశం చేసి, ప్రజలను వంచించి, రాష్ట్రం యొక్క పరువు ప్రతిష్టలను బజారుకీడ్చిన జగన్ రెడ్డి ఇక చాలు నీ నాటకాలు అని అన్నారు. ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వస్తామని 30 ఏళ్ళు పాలన సాగిస్తామని కాకమ్మ కబుర్లు చెప్పడంలో జగన్ రెడ్డిని మించిన వారు ఉండరని అన్నారు. ఐదేళ్ల పాలనకే రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి వెళ్లిందని, మరొకసారి మీకు అవకాశం వస్తే ఇక చరిత్ర పుటల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరిచిపోవడం తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రజలందరూ తట్ట బుట్ట సర్దుకొని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ఆస్తులకోసం తల్లిని, చెల్లిని బజారుకీడ్చిన నీలాంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి అవసరం లేదని అన్నారు. వైసిపీ అనేది తెరవని పుస్తకమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ఆర్థికంగా ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అందరూ అండగా ఉన్నారని గంటా నూకరాజు అన్నారు

# తిరుమల జూనియర్ కాలేజ్ వద్ద నూతన శ్రీ దుర్గా భవాని ఆటో స్టాండ్ సి.ఐ.టి.యు. అనుబంధం ప్రారంభ



**తగరపువలస, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ :**

చిట్టివలస సిఐటియు ఆధ్వర్యంలో తిరుమల జూనియర్ కాలేజీ వద్ద నూతనంగా శ్రీ దుర్గా భవాని ఆటో స్టాండ్ సిఐటియు అనుబంధం ఆటో స్టాండ్ ప్రారంభిస్తూ సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్. ఎస్. ఎన్. మూర్తి మాట్లాడుతూ తిరుమల కాలేజీ హాస్టల్కు వచ్చే విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు సౌకర్యార్థం ఇక్కడ నూతనంగా ఆటో స్టాండ్ నీ ప్రారంభిస్తున్నామని అందరూ వినియోగించుకోవాలని అందరికీ అందుబాటులో ఆటోలు నిలుపుదల చేసి ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శివారెడ్డి కృష్ణారెడ్డి ఆంజనేయ రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితర ఆటో యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఆలయం స్లాబ్



**మునగపాక ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**

మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో గౌరీ యూత్ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరులు గుడి నిర్మాణం స్లాబ్ ముహూర్తం శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, మల్ల వరాహ నరసింహారావు, పాల సంఘం మాజీ అధ్యక్షులు పెత్తకంశెట్టి రామజోగి నాయుడు పాల్గొని మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల నూతన ఆలయ నిర్మాణంన కు కంకణం కట్టి గౌరీ యూత్ సభ్యులు సేవలు అభినందనీయమని అని అన్నారు, ఈ కార్యక్రమంలో గౌరీ యూత్ సభ్యులు కాండ్రేగుల జగపతి,సూరిశెట్టి శేఖర్,యలపు గణేష, మల్ల ప్రకాష్ , మల్ల జోగి నాయుడు, సూరిశెట్టి ప్రసాదు, కొయ్యలాడ సత్య సింహాచలనాయుడు, కొయిలాడ నరేష్, కోయిలాడ అశోక్ ,మల్ల నాని ,పెత్తకంశెట్టి దేవి ప్రసాద, యల్లాపు నూకేష ,కాండ్రేగుల వెంకటేష, పొలమర శెట్టి అప్పారావు,మద్దాల గంగాధర్,మద్దాల కిషోర,మద్దాల పారునాయుడు, ఆడారి పారునాయుడు,బుద్ధ ధర్మ, మరియు గ్రామం పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు

# సతశాతం గోకులాలు నిర్మాణం పూర్తి చేయాలిఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**



ప్రభుత్వం పాడి రైతులు అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గోకులాలను మంజూరు చేసిందని దానిలో భాగంగా మండలంలోఇంకా పెండింగ్ లో ఉన్న గోకులాలు నిర్మాణము త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సతశాతం వాటిని పూర్తి చేస్తే మరలా ప్రభుత్వము కొత్తవి మంజూరు చేస్తుందని తద్వారా పలువురు లబ్ధిదారులు ప్రయోజనం పొందుతారనికావున నిర్మాణ దశలో ఉన్నటువంటి 11 గోకులాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆయన అన్నారు

# ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించాలి... ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి.



**సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్.....**

సీతానగరం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి ఆధ్వర్యంలో ప్రైవేట్ మద్యం షాపుల్లో తనిఖీలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మద్యం షాపు యజమానుదారులతో మాట్లాడుతూ ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని . మద్యం షాపులో మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని షాపులపై ఎటువంటి ఫిర్యాదు వచ్చిన తక్షణం చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను విడగొట్టి విలీనం చేసి వారి చదువులను పాడుచేయవద్దు





**పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :**

రాష్టంలోని "కూటమి "ప్రభత్వం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5,ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతి విద్యార్థులను వేరే గ్రామల్లో పాఠశాలల్లో "విలీనం "చేసేందుకు రాష్ట్రం లోని "కూటమి "ప్రభుత్వం చేసిన ఆలోచన ఉపసంహరించు కోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.తరగతుల విలీనం వద్దని గత వారం రోజులుగా తల్లి తండ్రులు జిల్లా అధికారులకు వందలాదిగా తరలి వచ్చి వినతి పత్రాలు ఇస్తున్నారని తెలిపారు.పార్వతీపురం మండలం లిడికి వలస, కొత్త ఊరు,కురుపాం మండలం, కొండ బారిడి,చప్ప గొత్తిలి, వలస బల్లేరు, వీర ఘట్టం మండలం, దశ వంత పురం, బామిని మండలం కాట్రగడ ఇలా అనేక గ్రామాల విద్యార్థుల తల్లి తండ్రులు జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ, పీ ఓ, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న నేపథ్యంలో పాఠశాల తరగతుల "విలీనం "ఆలోచన ఉపసంహరించు కోవాలని "కూటమి "ప్రభుత్వాన్ని రంజిత్ కుమార్ కోరారు. లేదంటే "ప్రతిఘటన "తప్పదని అన్నారు.

# హిందూ పరీక్షల కొరకు విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

**భీమునిపట్నం, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ :**



మున్సిపల్ హై స్కూల్ 18 వార్డ్ భీమునిపట్నం నందు ఫిబ్రవరి లో జరుగు హిందీ పరీక్షలు కొరకు విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగినది. భీమిలి ఆదర్శ హిందీ ప్రేమే మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు మరియు ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కాళ్ళ రామకృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.వెంకట్రావు పాఠశాల ఉపాధ్యాయులు అల్లాడ శ్రీనివాసరావు, నయీమ్ అన్సారి, అశోక్ మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొనిరి. పి ఎన్ఎమ్ హై స్కూల్, మరియు గవర్నమెంట్ హై స్కూలు విద్యార్థులకు కూడా హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగినది.

# చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయుల శ్రద్ధ పేట్టాలి.

## -దొరజమ్మ, గొరడ, రేగిడి, దుడ్డుకల్లు ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డిడి కృష్ణవేణి.





**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 07,(మేజర్ న్యూస్).**

చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.కృష్ణవేణి సూచించారు. శుక్రవారం మండలంలోని, దుడ్డుఖల్లు, దొరజమ్ము,రేగిడి, గొరడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఆకాశముగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి పరీక్షల్లో మంచి మార్కులను సాధించాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల యొక్క చదువుపై ఇప్పటివరకు జరిగిగే పరీక్షల్లో ఎవరికి ఎంత శాతం మార్కులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వెనకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ వహించి, వాళ్లని కూడ మంచి మార్కులు వచ్చేటట్లు కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం భోజనశాల, స్టాక్ రూమ్ మరియు మరుగుదొడ్లు, సంబంధిత రికార్డ్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బి. చంద్రశేఖర్, బి. భీముడు, దుడ్డుఖల్లు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శంకర్రావు, డిప్యూటీ వార్డెన్ బి.సురేష్, దొరజమ్ము ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి.గణేష్, డిప్యూటీ వార్డెన్ బి.మురళి, రేగిడి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రమేష్, డిప్యూటీ వార్డెన్ జోగులత,గొరడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, వార్డెన్ ఎన్. దివాన్ మరియు సంబంధిత ఆశ్రమం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపులు దరఖాస్తు గడువు పెంపు.

**సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ ......**

పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని కల్లుగీత ఉపకులాలకు కేటాయించబడిన మద్యం షాపులు దరఖాస్తు గడువు ఐదవ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు . హౌత్సాహకవంతులైన దరఖాస్తుదారులు ఎవరైనా ఎనిమిదో తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని , 10 వ తారీఖున లాటరీ ద్వారా షాపు కేటాయించబడును అని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# పెదగుడబలో పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

**-ఉపాధి పనుల్లో వేతన ద్వారా అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**-వేతనదారుల మస్తర్లు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని పెద గుడబ గ్రామ పంచాయతీలో చేపడుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించిన మస్తర్లను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు ఉదయం, సాయంకాలం, పనుల్లో పాల్గొన్నారని ఉందని ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి మరియు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. గ్రామపంచాయతీల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేతన దారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా క్షేత్ర సహాయ కులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి సూచించారు.ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో నీడ ఉండేందుకు వీలుగా స్థానికుల సహకారముతో టెంట్లను ఏర్పాటు చేసేందుకు తగుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.

**-చాకచక్యంగా కేసును చేదించిన సి.ఐ అప్పన్న కు ప్రశంసల వెల్లువ.**



**పాయకరావుపేట ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్:**
పాయకరావుపేట అంబేద్కర్ పార్కులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కేసులో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు.పోలీసులు దర్యాప్తులో భాగంగా ఆ ప్రాంతంలోని సీసీ ఫుటేజ్,ఫోన్ డంప్ కాల్స్,కాల్ లిస్ట్ పరిశీలించి ప్రత్యక్ష సాక్షులను విచారించిన అనంతరం ఇద్దరు వ్యక్తులు నేరం చేసినట్లు గుర్తించామని తెలిపారు.నిందితులను తాండవ షుగర్ ఫ్యాక్టరీ గేట్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారని తెలిపారు.వీరిలో ఒకరు మైనర్ కాగా జువైనల్ హోమ్ కి తరలించి మరో ముద్దాయిని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.సంఘటన జరిగిన రోజు రాత్రి నిందితులు అంబేద్కర్ పార్కులో గంజాయి సేవించి ఆ మత్తులో విగ్రహాన్ని రాయితో పగలగొట్టి ముక్కలను పడేసినట్లు తెలిపారు.నిందితులకు గతంలో వేరే వాళ్ళతో గొడవలు ఉన్న నేపథ్యంలో వాళ్లని ఇరికించాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం ఈ పనిచేసినట్లు వెల్లడించారని తెలిపారు.నిందితులు ఇన్వాల్వ్డ్ కాల్స్ ఆధారంగా వీరితో ఇంకా ఎవరికైనా సంబంధం ఉంటే వారిని కూడా తొందరలోనే పట్టుకుంటామని డి.ఎస్.పి తెలిపారు.ఎంతో చాకచక్యంగా కేసును చేదించిన పాయకరావుపేట సి.ఐ జి.అప్పన్న ను డి.ఎస్.పి శ్రీనివాసరావు,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రసంసించి ప్రత్యేకంగా అభినందించారు.

# రబీ డ్రై సోవింగ్ పొలాలను పరిశీలించిన రీజనల్ టెక్నికల్ లీడ్ కె.ప్రకాష్.



**సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్....**
మరుపల్లి గ్రామం మరియు మండలం తానసీతారాంపురం గ్రామాలలో గల రబీ డ్రై సోవింగ్ వేసిన రైతుల యొక్క పొలాలను రీజనల్ టెక్నికల్ లీడ్ కె.ప్రకాష్ సందర్శించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ విధంగా ముఖ్య పంటతో పాటు ఇతర రకాల విత్తనాలు కలిపి వేసుకోవడం వల్ల ప్రీ మాన్సూన్ డ్రై సోవింగ్ కి కావలసిన విత్తనాలను సమకూర్చుకోవచ్చు అదేవిధంగా ముఖ్య పంటతో ఆకుకూరలు కూరగాయలు తీగజాతి విత్తనాలు వేసుకోవడం ద్వారా ఇంటికి కావలసిన ఆకుకూరలు కూరగాయలు ఈ విధానం ద్వారా పొందుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా అంతమంది రైతులు ఈ విధానం పాటించడం ద్వారా అనేక రకాల మొక్కలు పొలంలో ఉండటం వల్ల భూమికి కావలసిన పలు రకాల పోషకాలు లభిస్తాయి మరియు భూమి గుల్లబారి నేలలో కర్బణ శాతం పెరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ పి.దేవిప్రసాద్ . గంగరాజు పాల్గొనడం జరిగింది.

# నేడు శ్రీస్వామివారి ఉచిత సామూహిక కళ్యాణ మహోత్సవం

**-తోటపల్లి కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ -ఉచిత కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి-కళ్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి ఈ వో సూర్యనారాయణ**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**
తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించనున్న శ్రీస్వామివారి వార్షిక సామూహిక ఉచిత కల్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్య నిర్వహ ణాధి కారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు ఆలయ ప్రాంగ ణంలో సాయంకాలం 6 గంటలకు శ్రీస్వామివారి వార్షిక సామూహిక ఉచిత కల్యాణ మహోత్సవమును రుత్వికులుచే అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. శ్రీస్వామివారి వార్షిక సామూహిక ఉచిత కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈవో సూర్యనారాయణ కోరారు.

# గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**సీతానగరం, ఫిబ్రవరి 7 , మేజర్ న్యూస్:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రభుత్వం అనుమతితో 2025 - 26వ విద్యా సంవత్సరమునకు 5వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని , జోగంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ జె వీ ఎస్ , మధుబాబు అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెల 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన అన్నారు గురుకులంలో 5వ తరగతిలో ప్రవేశానికి సుమారుగా 80 మందికి సీట్లు కలవని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రభుత్వ ఆదేశాలు వచ్చాక సీట్లు సంఖ్య ఉంటుందని పూర్తి వివరాల కోసాం సైట్ ను సందర్శించవచ్చునని ఆయన తెలిపారు ఈ అవకాశమును పేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దీనిలో మంచి ఆహారము క్రమశిక్షణ గల నాణ్యమైన విద్య వ్యాయామము క్రీడలు పుస్తకాలు యూనిఫామ్ తదితర అన్ని ఉచితంగానే ప్రభుత్వము అందిస్తుందని ఆయన అన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన కేఎన్ఆర్



**గాజువాక, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్**
గంగవరం పెద్దఅమ్మోరు ఆలయ మైదానంలో సూపర్ 11 లీగ్ సీజన్ 2 ఐదు రోజులపాటు జరగనున్న క్రికెట్ పోటీలను గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు ప్రారంభించారు.శుక్రవారం నాడు గంగవరం లో జరిగిన క్రికెట్ పోటీలకు బిజేపి కన్వీనర్ కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పిబ్రవరి 11 న మాగ పౌర్ణమి పండుగ పురస్కరించుకుని గంగవరంలో జిల్లా స్థాయి విండ్ బాల్ క్రికెట్ పోటీలు సూపర్ 11 క్రికెట్ లీగ్ సీజన్ 2 పేరుతో ప్రారంభం అయ్యాయన్నారు. వారం రోజుల పాటు జరిగబోయే పోటీల్లో మొత్తం 15 టీంలు పాల్గొంటాయని అన్నారు. మొదటి బహుమతిగా ముప్పై వేల రూపాయలు, రెండవ బహుమతిగా ఇరవై వేల రూపాయలు, మూడవ బహుమతిగా పది వేల రూపాయలు ట్రోఫీ లను విజేతలకు 11వ తేదీన అందజేస్తామని అన్నారు. క్రికెట్ ప్రతిరోజు కనీసం రెండు గంటలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శరీరానికి వ్యాయామం అందుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముందుగా కొబ్బరి కాయ కొట్టి పూజ చేసారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు, క్రీడాకారులు సిహెచ్ రాజు ,పి పాత్రాజు ,జి సతీష్,నాగేంద్ర,కార్తీక్,ధనరాజురాజు,శ్రీను,తాతారావు , ఎంపైర్లు , కోచ్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సహాయకులు వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న సీసీ పై చర్యలు తీసుకోవాలి

**బాడంగి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**
బాడంగి క్లస్టర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీసీ సత్యనారాయణ పలువురు వివోఏ లు గా పనిచేస్తున్నటువంటి మహిళలు దగ్గర నుండి కమీషన్ల రూపంలో లక్షల రూపాయలు కాజేస్తున్నాడు అని ఆ సిసి పై ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల అధ్యక్షులు ఏ సురేష అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు రుణాలు ఇచ్చి అభివృద్ధి చెందమని చెప్తుంటే మహిళలకి ఇస్తున్నటువంటి రుణాల్లో వాటా కాజేస్తున్న సీసీ సత్యనారాయణ పైన ఉన్నత అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది అని పలువురు వివోఏ లు సి సి చేసినటువంటి కమిషన్ల రూపంలో చేసిన అవినీతి గురించి ఉన్నత అధికారులకు అన్ని ఆధారాలతో పాటు వివోఏలు వినతిపత్రం రూపంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని ఆయన అన్నారు ఆ సీసీ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగింపు

**-భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు : తహసిల్దార్ శ్రీ వల్లి**



**గాజువాక, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్**
ప్రభుత్వ భూమి ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపడితే సహించేది లేదని గాజువాక మండల రెవెన్యూ తహసిల్దార్ శ్రీ వల్లి అన్నారు.గాజువాక మండలం, జగ్గరాజుపేట గ్రామ సర్వే నెం.96/3 లో 1 ఎకరం 64 సెంట్ల ప్రభుత్వ భూమిలో 350 చదరపు గజాలు భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో 5 షెడ్డులు నిర్మించారు. ఈ నిర్మాణాలపై హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఎల్ఈ యాక్ట్ 1905 ప్రకారం నోటీసులు జారీచేసి శుక్రవారం నాడు ఆక్రమణ తొలగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీవల్లి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.

# నేటితో మద్యం షాపులు టెండర్లు ఆఖరు



**మునగపాక ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**
అ న కా ప ల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై లక్ష్మీ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు కేటాయించిన 10 శాతం షాపులకు టెండర్ ప్రక్రియ నేడు శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు ముగుస్తుందని అన్నారు మా అనకాపల్లి పరిధిలో మూడు మండలాలకు అనకాపల్లి రూరల్,మునగపాక, కసింకోట పరిధిలో గీత కార్మికులు శెట్టిబలిజ, యాత, గౌడ, గౌడు కులమునకు చెందినవారికి ఈ టెండర్లో పాల్గొనుటకు అర్హులని అన్నారు, అనకాపల్లి రూరల్ షాపునకు 4 దరఖాస్తులు, మునగపాక షాపునకు 8 దరఖాస్తులు వచ్చాయని సిఐ తెలిపారు, ఎవరైనా టెండర్ లో పాల్గొనాలంటే అప్లికేషన్ 2,00,000/ దరఖాస్తు ఫీజు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ అమౌంట్ నాన్ రిటన్ బుల్ అని తెలిపారు, ఒక సంవత్సరానికి 65,00,000/లక్షల ఫీజు అని, గీత కార్మికులకు ప్రభుత్వం 50% రాయితీ కల్పించినందున 32,50,000/ కట్టవలెనని, తరువాత ఆర్థిక సంవత్సరానికి 10 శాతం ఫీజు కలుపుకొని కట్టవలనని సీఐ వై లక్ష్మీ నాయుడు, ప్రొహిబిషన్ ఎక్స్చేంజ్ ఎస్సై కే ఎస్ గణేష్ తెలిపారు, అనకాపల్లి కొప్పాక దగ్గరలో గల ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో ఎనిమిది తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు సంప్రదించవలెనని సిఐ,ఎస్ఐ లు తెలిపారు

# టిడిపిలో చేరడం మంచి పరిణామం.మంత్రి కొండపల్లి శ్రీనివాస్.



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్):**
మండలంలో వంగర గ్రామానికి చెందిన సర్పంచ్ దత్తి నారాయణ ప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు దత్తి అప్పలనాయుడు పలువురు వార్డు మెంబర్లు అలాగే మరో 200 కుటుంబాలు టిడిపి లోచేరడం మంచి పరిణామం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం టిడిపి కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్, మాజీ సర్పంచ్ పలువురు వార్డు మెంబర్లును కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇటీవల దత్తిరాజేరు మండలంలో పలువురు సర్పంచులు నాయకులు టిడిపిలో చేరడం శుభ పరిణామం అన్నారు. మండలంలో రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయానికి 80% ఓటర్లు ఉండేలా నాయకులు కార్యకర్తలు కష్టపడుతూ, గ్రామాలలో అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. గతంలోలో పెదమానాపురం నుండి వంగర గ్రామానికి తారు రోడ్ నిర్మాణం చేపడతామని ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రంధి అర్జున్ మహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర రావు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ రావు, నాయకులు బెజవాడ బంగారు నాయుడు, మిత్తి రెడ్డి ఈశ్వరరావు, మజ్జి మహేష్, వంగపండు కృష్ణమూర్తి నాయుడు, అలాగే వంగర గ్రామానికి చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఎస్సై వెలమల ప్రసాదరావు

**రామభద్రపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 7,**
ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ ను కఠినంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు మేరకు పకడ్బందీగా అమలు చేస్తున్నామని అదేవిధంగాఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని రామభద్రపురం మండలంలో ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకు ముసుగులు వేసే విధంగా పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు గ్రామాల్లోశాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ప్రజల దృష్టిలోకి వస్తే వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేరులను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మత్తు పానీయాలు గంజాయి, డ్రగ్స్, సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# జై దుర్గ భవాని ఆలయ కమిటీ ఎన్నిక



**ఆనందపురం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**
ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీ లో వెలసివున్న జై దుర్గా భవాని ఆలయం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించి కమిటీ అధ్యక్షులుగా కెల్లా రమణ, గౌరవ అధ్యక్షులుగా లంకలపల్లి గిరిజ ఉపాధ్యక్షులుగా మక్కువ అప్పారావు, కార్యదర్శి ఉంగరాల శ్రీనివాసరావు సహ కార్యదర్శి కెల్ల శ్రీను, కోశాధికారి ధనియాల అప్పల నారాయణ, సహ కోశాధికారి లంకలపల్లి అప్పలనారాయణ, ఆర్గనైజర్ కంది వెంకన్న, మెంబర్లు చందక అప్పలనాయుడు పోలిపల్లి పెంటయ్య ,రౌతు గోపి , మేడిశెట్టి రాంజీ , ఆధాడసత్యారావు, దనియాల సాయి కడియం సత్యనారాయణ, కడమంచి నాగరాజు ఎన్నుకున్నారు . వీరి పదవీకాలం రెండు సంవత్సరాల పాటు ఉన్నట్లు సభ్యులు తెలిపారుఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు ఎన్నికైన కెల్ల రమణకు సభ్యులు ఘనంగా సన్మానించారు

# నులి పురుగుల నివారణకు కృషి చేద్దాం.



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్:-**
చిన్నారుల్లో నులి పురుగుల నివారణకు కృషి చేద్దామని స్థానిక వైద్యాధికారి పి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ లో శుక్రవారం ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రాలను వేయించే విధంగా కృషి చేద్దామన్నారు. తద్వారా చిన్నారుల ఎదుగుదలకు తోడ్పాటునందిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం గోడపత్రులను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై వేతనదారులకు అవగాహన

**ఎం.జి.ఎన్.ఆర్.ఇజిఎస్ కౌన్సిల్ మెంబర్ అల్లు లావణ్యకుమార్**
**వేతన దారులు తెలియజేసిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి**
**త్వరలో జరగనున్న కౌన్సిల్ సమా వేశంలో సమస్యలపై చర్చిస్తామని హామీ**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**
గ్రామపంచాయతీల్లో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అల్లు లావణ్యకుమార్ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి, సంతోషపురం, గ్రామపంచాయతీల్లో చేపడుతున్న ఉపాధిహామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధిం చిన సమస్యలను ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ లావణ్యకుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు తెలియజేసిన సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగు తుందని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుం దన్నారు.త్వరలోనే జరగబోయే కౌన్సిల్ సమావేశంలో వేతనదారులు తెలియజేసిన సమస్యలపై చర్చించ డం జరుగుతుందని పేర్కొన్నారు.

# సుమిత్రాపురం వైసిపి సర్పంచ్ ను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు అలజంగిబిజోగారావు



సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్.....

మండలం సుమిత్రపురం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు స్థానిక సర్పంచ్ బొత్స ఉమామహేశ్వరరావు గత కొన్ని వారాలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని మండల నాయకులు ద్వారా తెలుసుకున్న వైసిపి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వారి గ్రామానికి వెళ్లి సర్పంచ్ ను పరామర్శించి ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకుని జాగ్రత్తగా ఉండమని సూచిస్తూ ఆరోగ్యం బాగా కుదుట పడ్డాకనే బయటకు రావాలని తెలిపారు. ఈ పరామర్శలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, సీతానగరం . పార్వతీపురం మండలాల పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం వన్ స్టాప్ సెంటర్

-జిల్లా స్త్రీ శిశు,సంక్షేమ శాఖ పి డి డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు సదస్సు -వన్ స్టాప్ సెంటర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు -సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ గంగవంశం శాంతికుమారి



గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్:

మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత కోసం మరియు మహిళా సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ పై పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వన్ స్టాప్ సెంటర్ సేవలు, మహిళలపై జరుగుతున్న అత్యా చారాలు, గృహహింస , బాల్యవివా హాలు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , పని చేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, రక్తహీనత, పర్సనల్ హైజానిక్, యాసిడ్ దాడులు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, తదితర విషయాలపై అవగా హన కల్పించారు.ఈకార్యక్రమంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ గంగవంశం శాంతికుమారి ,పల్లవి , కౌన్సిలర్ మరియు కేసు వర్కర్ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# పింక్ శారీ నడక పోస్టర్ ను ఆవిష్కరించిన నగర మేయర్





విశాఖపట్నం ఫిబ్రవరి 7బీ మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న నిర్వహించే పింక్ సారీ నడక పోస్టర్లను నగర మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి బీచ్ రోడ్ లోని పార్క్ హొటల్ లో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలలో క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక అభ్యుదయానికి కృషి చేస్తుందని అలాగే మహిళా సాధికారత వంటి అంశాలతో ప్రజలను ముఖ్యంగా మహిళలను చైతన్యవంతుల్ని చేస్తుందని కొనియాడారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 16 ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా బీచ్ రోడ్ లో పింక్ శారీ నడక నిర్వహణ జరుగుతుందని అందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. క్యాన్సర్ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించుతున్న రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ డైరెక్టర్ మీనాక్షి అనంతరామ్, గురుద్వార్ సద్ సంగత్ ప్రెసిడెంట్ డాక్టర్ డి ఎస్ ఆనంద్, హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ ఆదిత్య, ఫిట్ విత్ ప్యాట్ వ్యవస్థాపకురాలు బేగం తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారు తీర్థ మహోత్సవం లో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ చిన్న శ్రీను



ఆనందపురం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్

మండలంలో శుక్రవారం పలు వేడుకల్లో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ జన శ్రీను ముందుగా గండిగుండం ముత్యాలమ్మ తల్లి అమ్మవారు తీర్థ మహొత్సవ సందర్భంగా దర్శించుకొని, శొంఠ్యం స్థానిక వైసీపీ నాయకులు కోరాడ ఫ్యామిలీ గృహప్రవేశానికి, హాజరై గంభీరం లో ఆలయానికి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో జెడ్పిటిసి కోరాడ వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, సర్పంచ్ గన్ రెడ్డి శ్రీను వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, గంట్రేటి శ్రీను, రౌతు శ్రీను బ్రదర్స్, రౌతు వెంకట్రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలుకు దూరముగా ఉండాలి.!

-బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్.

-ఎస్పీ సందేశంను కళాశాలలో ప్రదర్శించిన ఎస్సై లోకేష్ కుమార్.!





మెరకముడిదాం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్.

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై జిల్లా ఎస్పీ నవీన్ జిందాల్ రూపొందించిన సందేశమును మెరకముడిదాం జడ్పీహెచ్ పాఠశాల, సామలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి, విద్యార్థినిలకు బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ వీడియో రూపంలో ప్రదర్శింపజేశారు. విద్యార్థులతో మమేకమై జిల్లా ఎస్పీ నవీన్ జిందాల్ గారు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై వీడియోను రూపొందించి విడుదల చేశారు. ఈ లఘు వీడియోలో మత్తు పదార్థాల తీసుకుంటే జరిగే అనర్థాలను, కలిగే మానసిక, శారీరక సమస్యలను పొందు పరిచారు. మంచి సంకల్పంతో రూపొందించిన ఈ వీడియోను ఎస్సై లోకేష్ కుమార్ శుక్రవారం ప్రదర్శించారు.

# ఉపాధి కూలీలకు సులువుగా మట్టిని తవే ట్రిక్స్ నేర్పిన ఎపిడి మణికుమార్



రావికమతం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :

ఉపాధి కూలీలకు సులువుగా మట్టిని తవ్వే ట్రిక్స్ ను ఈ పథక అనకాపల్లి కలెక్టర్ ఏపీడి మణికుమార్ నేర్పించారు. మండలంలో కవగుంట కొత్త చెరువులో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు ప్రతిరోజు 300 రూపాయలు వేతనం గిట్టుబాటు అయ్యేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. గునపం ఉపయోగించి మట్టిని సులువుగా తవ్వే ట్రిక్స్ ను కూలీలకు నేర్పించారు. ముఖ్యంగా టెక్నికల్ సిబ్బంది, మెట్, విఆర్పీలు ఉపాధి కూలీలకు గిట్టుబాటు ధర కల్పించడం పైన శ్రద్ధ వహించాలని ఆదేశించారు. భూగర్భ జలాలు పెంపు పనులను చేపట్టాలని కోరారు. చెరువుల గట్లు పట్టిష్టం పైన దృష్టి సారించాలని చెప్పారు. జిల్లాలో ఉపాధి కూలీల అందరు వంద రోజులు పనులు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కూలీలు జరిగే సహకరించాలని ఆయన కోరారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.!

-బుదరాయవలస ఎస్సై లోకేశ్వరరావు పిలుపు.!

మెరకముడిదాం ఫిబ్రవరి మేజరు న్యూస్



మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస ఎస్ఐ లోకేశ్వరరావు శుక్ర వారం పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో “సంకల్పం సంకల్ప రథం” నిలిపి, మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందన్న విషయాన్ని గుర్తు చేసారు., సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఎస్సై లోకేష్ కుమార్ వివరించారు. ఇప్పుడు చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారని అన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్వరరావు పిలుపునిచ్చారు.

# జాతీయ సమైక్యతకు తార్కాణం ఖాదర్ బాబా దర్గా క్షేత్రం

-శతాబ్దాల కాలంగా నిర్వీరామ మహాన్న సమారాధన..

-నేటి నుంచి మూడు రోజులపాటు 66 వ ఉరుసు సుగంధ సుమహొత్సవాలు

-వేలాదిగా తరలి రానున్న భక్తజనం..-ఏర్పాట్లు పూర్తి : ధర్మకర్త ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా



విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి 7 , మేజర్ న్యూస్:



స నా ఎ.శీ

సెహన్షా హుజూర్ హజరత్ ఖాదర్ బాబా పవిత్ర దర్గా క్షేత్రం జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తోంది. కుల, మత, వర్ణ, వర్గాలకు అతీతంగా ఖాదర్ షా ఉరుసు మహొత్సవాలు ప్రతీ ఏటా అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. విశ్వ శాంతి దూతగా సూఫీ పరంపర విశ్వవిఖ్యాత వారసుడుగా హుజూర్ హజరత్ సయ్యద్ బాబా ఖాదర్ అవులియా వారిని భక్తులు కలియుగ దైవంగా విశ్వసిస్తుంటారు. ఆ మహనీయుని 66 వ ఉరుసు సుగంధ సుమహొత్సవాలు నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి.ఖాదర్ బాబా జీవిత ప్రాశస్త్యం :తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి నవాబ్ ఖాదర్ ఖాన్ కి సర్దార్ ఖాన్, ముహమ్మద్ ఆలీ ఖాన్ అనే ఇద్దరు కుమారులు. ఖాదర్ ఖాన్ పుట్టుకతోనే నవాబ్ అయినప్పటికీ, దైవోపాసనలో ఆయన ఫకీర్ జీవితం గడిపే వారు. ఆయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య బీఅమ్మ కు పదిహేను మంది కుమారులు, ఆరుగురు కుమార్తెలు. ఇక రెండో భార్య ఒక హిందూ స్త్రీ. ఇక తిరుచునాపల్లి ఖాదర్ ఖాన్ జమీనా ఆమెకే హక్కైంది. బీఅమ్మ కుమారుల్లో సర్దార్ ఖాన్, అలీఖాన్ లు ప్రత్యేకత కలిగిన వారు. సర్దార్ ఖాన్ విశాఖపట్నం వచ్చి స్తిరపడగా, ముహమ్మద్ ఆలీఖాన్ బ్రిటిష్ సైన్యంలో పనిచేసి రిటైర్మెంట్ అనంతరం విజయనగరం వచ్చి ఇక్కడ ఒక మసీదులో దైవ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆయన భార్య బీమాబీబీ అప్పటికే గర్భం ధరించి ఉన్నారు. ఆమెకు నెలలు నిండిన తర్వాత కంటోన్మెంట్ లోని గోశాల వద్ద గల తాత గారి ఇంట హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారు 1900 సంవత్సరం, నవంబర్ 23 న జన్మించారు. భగవంతుడు లోక కళ్యాణం కోసం ఒక సర్వోత్తముని మానవ రూపంలో అవతరింప చేయడం కోసం ఒక ఉత్తమమైన మానవ వంశాన్ని ఎంచుకుంటాడు. ఇది అక్షర సత్యం. ఖాదర్ వలీ బాబా వారి తండ్రి ముహమ్మద్ ఆలీఖాన్ వారి వంశం, జీవితం ఒక మహా యజ్ఞ వేధిక వంటిది. అందుకే తాను చేసిన ఆధ్యాత్మిక యాగంలో యజ్ఞఫలంగా ముహమ్మద్ ఆలీఖాన్ వారికి బాబా ఖాదర్ వలీ జన్మించారు. ఖాదర్ బాబా బాల్యంలోనే ఆయనొక దైవిక అంశలో పుట్టారనడానికి అనేక మహిమలు గోచరమయ్యాయి. యుక్త వయసులోకి వచ్చిన ఖాదర్ వలీ తన తండ్రి అంపశయ్య పై ఉండగా కోరిన కోర్కె మేరకు నాగపూర్ లోని హజరత్ తాజ్ బాబా వారి దర్శనార్థం వెళ్ళారు. వెళ్లిన మూడు రోజుల్లోనే తాజ్ బాబా వారి ప్రియ శిష్యునిగా ఖాదర్ షా ఆయన ఆశీస్సులు పొందుకుని గురోపదేశం మేరకు బాబామెట్ట అటవీ ప్రాంతంలో ఏళ్ళ పాటు కఠోరమైన తపస్సును ఒనర్చారు. ఆయన మహిమలు తెలిసిన పేదవారు, దీనులు, అనారోగ్యంతో ఉన్న వాళ్ళు బాబా దర్శనార్థం వచ్చి ఆయనచే మేలులు పొందేవారు. అలా ఖాదర్ బాబా మహిమా ప్రాశస్త్యం నలుదిశలా వ్యాపించి నేడు విశ్వ వ్యాప్తితమైంది. 1961 లో ఖాదర్ బాబా తనకు తానుగా భగవంతుడిని కోరుకుని దైవక్యం చెంది దివ్య సమాధిలోకి వెళ్ళారు.దర్గా దర్బార్ ను అభివృద్ధి చేసిన అతావుల్లా బాబా: నాటి నుంచి ప్రతీ ఏటా బాబా వారికి సుగంధ మహొత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఖాదర్ బాబా వారి ప్రియశిష్యులైన హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (చీమలపాడు బాబా) వారు ఖాదర్ బాబా దర్గాను, దర్బార్ ను అభివృద్ధి చేయడంతో పాటు ఆరున్నర దశాబ్దాలుగా ఖాదర్ షా వారు ప్రారంభించిన దివ్యన్న సమారాధన ను నిర్విరామంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఉరుసు మహొత్సవాల సమయంలో లక్షలాది మందికి అన్న సమారాధన ద్వారా బాబా ప్రసాదాన్ని అందిస్తూ వచ్చారు. అతావుల్లా బాబా సూఫీ పరంపరలో ఆయన పెద్ద కుమారుడు మొహమ్మద్ ఖాజా మొహియునుద్దీన్ చేమలపాడు పీఠాదిపతిగా, ఆయన మూడో కుమారుడు, సామాజిక సేవకుడైనటువంటి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ నకు ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఖలీల్ బాబు నేతృత్వంలో హుజూర్ హజరత్ ఖాదర్ బాబా వారి 66 వ ఉరుసు మహొత్సవాలు శనివారం ప్రారంభమై మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా జరగనున్నాయి. దేశ విదేశాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది కుల, మత, పేద, ధనిక వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా తరలి రావడంతో ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలు జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయి. భక్తుల సౌకర్యార్థం వసతి, భోజన, తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఖలీల్ బాబు తెలిపారు. ఉరుసు కార్యక్రమాల వివరాలు:శనివారం ఉదయం 6 గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుస్ మహొత్సవం ప్రారంభమౌతుందని చెప్పారు. అనంతరం జెండా మహొత్సవం, చాదర్ సమర్పణ నిర్వహిస్తామన్నారు. అదేవిదంగా రెండో రోజు ఆదివారం ఉదయం పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో పాటు ఉదయం పది గంటలకు నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి ఖాదర్ బాబా వారి భారీ ఊరేగింపు జరుగుతుందని ఖలీల్ బాబు తెలిపారు. మూడో రోజు సోమవారం ఖురాన్ షరీఫ్ పఠనం, చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ తో ఉరుస్ సమాప్తం అవుతుందన్నారు. మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులు పాటు సూఫీ పీఠాధిపతి హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి అధ్యాత్మిక వారసుడు, సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి వారి అనుదిన దివ్య సందేశం ఉంటుందని తెలిపారు. ఈ ఉరుస్ మహొత్సవంకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నలుమూలలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి ఖాదర్ బాబా వారి ప్రేమికులు, అశేష భక్తులు తరలి వస్తారని అన్నారు. భక్తులకు అవసరమైన అన్ని రకాలైన వసతి ఏర్పాట్లు చేశామని, ఈ సందర్భంగా మూడు రోజుల పాటు మహా దివ్య అన్న సమారాధన ఘనంగా, నిర్విరామంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# అక్రమ మద్యం తరలిస్తుండగా ఇద్దరు అరెస్ట్

మునగపాక ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్



మండలంలో అక్రమంగా మద్యం బాటిల్స్ తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని అరెస్టు చేసామని స్థానిక ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు వివరాల్లోనికి వెళ్తే మండలం లో వాడ్రాపల్లి గ్రామ శివారులో మల్ల శేషుబాబు తండ్రి వెంకటరమణ 50 సంవత్సరాలుఎటువంటి లైసెన్స్ గాని ప్రభుత్వ అనుమతులు గాని లేకుండా పది మద్యం బాటిల్ ను రవాణా చేస్తూ మునగపాక ఏఎస్ఐ దేవన్న పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.రామగిరి గ్రామం మునగపాక ఏఎ ఎస్సై వి ఎం ఎం దొర తన సిబ్బందితో అక్కడికి వెళ్ళగా అచట గొలగని చౌడయ్య తండ్రి రాముడు గల 12 మద్యం బాటిల్ ఎటువంటి లైసెన్స్ లేకుండా రవాణా చేయుచు పట్టుబడిగా కేసు నమోదు చేయడమైనది

## ఏపీజేయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా : కంచర్ల

### -ఉత్తర్వులు జారీ చేసిన ఏపీజేయూ రాష్ట్ర కమిటీ



**ఆరిలోవ,ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీజేయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్. కంచర్ల అచ్యుతరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలోని ఓ ప్రైవేటు హొటల్ లో జరిగిన సమావేశం అనంతరం కంచర్లను గౌరవాధ్యక్షునికి నియమిస్తూ.. అధ్యక్షులు వాసుదేవనాయుడు, జనరల్ సెక్రరటీ చాలాది పూర్ణ చంద్రరావు, సీనియర్ ఉపాధ్యక్షులుఎన్.ఎస్.వెంకటరమణ, ట్రజర్ ఆర్డీ ప్రసాద్ ల సమక్షంలో నియామక ఉత్వర్వులు అంజేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ చాలాది పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, ఎన్నో సంఘాలకు చైర్మన్ గా ఉన్న డా.కంచర్ల అచ్యుతరావు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీజేయూ) గౌరవాధ్యక్షులుని నియమితులవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని కోరుతూ, ఆయనకి బాధ్యతలు అప్పగించారు. అనంతరం డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, 35ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న మంచి జర్నలిస్ట్స్ యూనియన్ కి తన సేవలు గుర్తించి గౌరవాధ్యక్షుని పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. శక్తివంచన లేకుండా యూనియన్ బలోపేతానికి కృషి చేయడంతోపాటు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుం దృష్టికి తీసుకెళ్లడం, సభ్యుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు.కార్యక్రమాలతోపాటు జర్నలిస్టు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్ద పీట వేస్తామని వివరించారు. పలు ప్రధాన సంఘాలకు చైర్మన్ గా ఉన్న డా.కంచర్ల అచ్యుతరావు సుదీర్ఘ అనుభవం ఉన్న జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్ ఏపీజేయూకి గౌరవాధ్యక్షులుగానియమితులవడం పట్ల విశాఖలోని పలువురు జర్నలిస్టులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రచురణార్థం ,ప్రసారార్థం

### -విశాఖ రైల్వే జోన్ సాధన ప్రజా పోరాట విజయం.

### -వాల్తేర్ డివిజన్ మొత్తాన్ని జోన్ లో కొనసాగించాలి. - సిపిఎం డిమాండ్

**విశాఖపట్నం ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్.**

విశాఖపట్నం కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన దక్షిణ




కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నట్లు సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. పద్మ ,వి కృష్ణారావు లతో కలిసి నేడు జగదాంబ వద్ద గల పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం. జగ్గు నాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కు కేంద్రం చేసిన నిర్ణయం ప్రజా విజయమన్నారు.సిపిఎం పార్టీ,వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, రైల్వే ఉద్యోగ సంఘాలు, ప్రజలు సుదీర్ఘకాలం చేసిన పోరాటం, ప్రజాప్రతినిధుల కృషి ఫలితమిది. ఈ పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ అభినందిస్తున్నది.అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశాఖకు ,ఉత్తరాంధ్రకు నష్టం చేసే చర్యలు ,వివక్షత ఆపలేదు. వాల్తేర్ డివిజన్ ని ముక్కలు చేసింది. 10 90 కిలోమీటర్ల పరిధి గల వాల్తేరు డివిజన్లో 680 కిలోమీటర్ల పరిధిని ఒరిస్సా రాష్ట్రం రాయగడ డివిజన్లో కలిపింది. దీనిలో అత్యంత కీలకమైనది కొత్తవలస కిరండోల్ (కేకే లైన్ ) రైలు మార్గం.విశాఖలో స్టీల్ ప్లాంట్, పోర్టు ,హెచ్పిసిఎల్ మొదలగు భారీ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు ఉన్నాయి. ముడిసరుకు రవాణా, ఎగుమతులు దిగుమతుల్లో కే కే లైన్ అత్యంత కీలకమైనది. వాల్తేర్ రైల్వే డివిజన్ సాలీనా 10,500 కోట్ల రూపాయలు ఆదాయం పొందుతున్నదంటే దీనికి కారణం సరుకు రవాణా ,కేకే లైన్. దీనిని విశాఖ నుండి తొలగించి ఒరిస్సాలో కలపడమంటే విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ,ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయటమే. ఆర్థిక నష్టం తో పాటు రాబోవు కాలంలో స్టీల్ ప్లాంట్ , విశాఖ పోర్టు తదితర ప్రభుత్వ రంగ సంస్థలకు రైల్వే రేకులు కేటాయింపులోను కష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నది. కేంద్ర నిర్ణయం వలన ఆంధ్ర ఊటీగా ప్రఖ్యాతిగాంచిన అరకు ఒరిస్సా రాష్ట్రం రాయఘడ డివిజన్ కు వెళుతుంది. అరకును అభివృద్ధి చేయాలంటే ఒరిస్సా ప్రభుత్వం మీద ఆధారపడాల్సి వస్తుంది. ఈ చర్య రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి , ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. కాబట్టి కేకే లైన్ తో సహా మొత్తం వాల్తేరు డివిజన్ ను విశాఖ పట్నం కేంద్రంగా గల దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో కొనసాగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. విశాఖ రైల్వే జోన్ సాధన తమ విజయం గా కూటమి నేతలు ప్రకటిస్తున్నారు. కానీ కేంద్రం ఉత్తరాంధ్రకు చేస్తున్న నష్టం, వివక్షతపై, కేకే లైను రాయఘడ్ లో కలపడం పై మాట్లాడకపోవడం సరికాదు .కూటమి నేతలు ఈ అంశంపై వెంటనే స్పందించాలి. కేంద్రంపై ఒత్తిడి తేవాలి. నష్ట నివారణ చర్యలను చేపట్టాలి.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కేకే లైన్ తో సహా వాల్తేరు డివిజన్ మొత్తాన్ని విశాఖ పట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తారైల్వే జోన్ లో కొనసాగించే నిర్ణయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న విశాఖ రైల్వే స్టేషన్ వద్ద నిరసన చేపట్టాలని సిపిఎం నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము .ఇట్లు ఎం. జగ్గు నాయుడు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.!

### -బుదరాయవలస ఎస్సై లోకేశ్వరరావు పిలుపు.!

**మెరకముడిదాం ఫిబ్రవరి మేజరు న్యూస్**



మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస ఎస్ఐ లోకేశ్వరరావు శుక్ర వారం పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో "సంకల్పం సంకల్ప రథం" నిలిపి, మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందన్న విషయాన్ని గుర్తు చేసారు., సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఎస్సై లోకేష్ కుమార్ వివరించారు. ఇప్పుడు చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారని అన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్వరరావు పిలుపునిచ్చారు.

## దొంగతనం కేసులలో ముద్దాయి అరెస్ట్.

### -వెంటాడి పట్టుకున్న రూరల్ పోలీసులు.





**అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరంలో రిక్షా కాలనీ, బవులవాడ గ్రామలలో జరిగిన దొంగతనం కేసులలో ముద్దాయి అయిన సిమ్మ నాగరాజు, 36 ఏళ్ళు, బవులవాడ గ్రామం అను వ్యక్తిని బవులవాడ గ్రామ జంక్షన్ లో అరెస్టు చేశామని డీఎస్పీ ఎం శ్రావణి అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. క్రైమ్ నెంబర్ 149/2023 లో పోయిన 1/4 తులం బంగారం, రూ. 5000/- నగదు అదేవిధంగా మరో కేసు నెం. 257/2023 లో 1/2 తులం బంగారం, రూ.15000/- ల నగదును అతని వద్ద నుండి రికవరీ చేశామన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో ఈ కేసులను చాలెంజిగా తీసుకొని గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఆధారాలు లేని ఈ కేసులలో అనకాపల్లి రూరల్ సిఐ, ఎస్సై, దర్యాప్తు అధికారైన ఏఎస్ఏ భాస్కర్ రావు, హెడ్ కానిస్టేబుల్ సోంబాబు, కానిస్టేబుల్ నరేంద్ర లు కష్టపడి కొన్ని క్లూస్ సంపాదించి బవులవాడ గ్రామానికి చెందిన సిమ్మా నాగరాజు అన్న వ్యక్తిని ఈ కేసులలో ముద్దాయిగా గుర్తించి అరెస్ట్ చేయడానికి వెళుతుండగా పోలీసు వారిని చూసి పారిపోయే క్రమంలో సదరు ముద్దాయిని వెంటాడి పట్టుకొని అతని వద్ద నుండి బంగారం, నగదు సీజ్ చేయడమైనదన్నారు.

## జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి.

### -ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్.

### -సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శిరీష.

**పలాస,ఫిబ్రవరి 07,మేజర్ న్యూస్.**



ఉద్దానంలో పండిస్తున్న జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించి 80 కేజీల బస్తా 16 వేలు రూపాయలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు,ఏపి జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపి జీడి రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే గౌతు శిరీషకు జీడి సమస్యల పై వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా పిక్కలను కొనుగోలు చేసిన తర్వాతే విదేశీ పిక్కల దిగుమతులకు అనుమతి ఇవ్వాలని కోరారు.జీడి తోటలలో అంతర కృషి పరికరాలు ఉచితంగా రైతులకు అందించాలన్నారు.జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి,నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలని కోరారు.జీడి పంట విస్తరణకు జీడి తోటలు పునరుద్ధరణకు ప్రభుత్వం రాయితీలు,ప్రోత్సాహకాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామి పథకం ద్వారా ఎకరం జీడి తోట అభివృద్ధికి మూడు సంవత్సరాలకు 94 వేల రూపాయిలు రైతులకు క్షేత్ర స్థాయిలో అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని,రైతువారీ సాగు విస్తీర్ణం నమోదు చేసి,జీడి పంటకు వాతావరణ భీమా అమలు చేయాలని కోరారు.జీడి పంట ప్రాంతంలో జీడి పిక్కలు,జీడి పండ్ల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలన్నారు.జీడి రైతులకు జీడి పిక్కలు ఆరబెట్టుటకు టార్పాన్లు ఉచితంగా అందించాలని,పలాస కేంద్రంగా రాష్ట్రంలో జీడి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.దీని పై ఎమ్మెల్యే గౌతు శిరీష స్పందిస్తూ జీడి పంటకు గిట్టుబాటు ధర కోసం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడం జరిగిందని, జీడి పండే ఇతర జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలతో కలిసి జీడి పంట మద్దతు ధర ప్రకటించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఎన్ గణపతి,జి బాలకృష్ణ ,కోనేరు ఆదినారాయణ, మద్దు రాఘవరావు,జి నీలకంఠం,బర్ల గోపి,లండ జీవన్,సాలిని.కూర్మరావు, కోదండరావు,దాసరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.

### -పలాస ఇన్చార్జ్ మెజిస్ట్రేట్ సిహెచ్ హరిప్రియ.

**పలాస,ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్.**



పలాస సివిల్ జడ్జ్ కోర్టులో నేడు శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఇన్చార్జ్ మేజిస్ట్రేట్ సిహెచ్ హరిప్రియ కోరారు. శుక్రవారం పలాస కోర్టులో న్యాయవాదులు,పోలీసులు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులు రాజీ పడేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని ఆమె పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్,బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజు,న్యాయవాదులు బికేఆర్ పట్నాయక్,హెచ్ సుధారాణి,జి ప్రభాకర్,విఘ్నేశ్వరరావ్,కొమర.దేవరాజు,రవి,సూపరింటెండెంట్ కృష్ణ ,కోర్టు కానిస్టేబుల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక పూజలు.





**అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ (పెద్దబాబు), సంఘం పాలకమండ సభ్యులు అమ్మవారి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అమ్మవారి సన్నిధిలో లక్ష కుంకుమ నామార్చనలు, చండీ హెూమం, నీరాజనం మంత్రపుష్పం ఘనంగా జరిగాయి. శ్రీ కంచి కామ కోటి పీఠాధిపతులు జగ్గదురు శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతి మహాస్వామి వాసవి మాతకు కంచి నుండి ప్రసాదాలు ఆలయ ప్రతినిధులకు శంకర్ మఠం ప్రతినిధులు అచ్యుత రామయ్య, శంకర మఠం దేవాలయ అర్చకులు మణికంఠ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహయ కార్యదర్శి గ్రంధి వి. వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ డబ్బులు కాజేసిన సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలం లో సాలిక మల్లవరం పోచట్లపాలెం గ్రామ పంచాయతీలో 13 మంది పెన్షన్ సొమ్ము కాజేసీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సచివాలయ సిబ్బంది అయినా వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పెన్షన్ డబ్బులు కాజేసి గొలుగొండ ఎంపీడీవో కి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవోతో అండ్ తాసిల్దార్లతో విచారణలో 13 మంది సాలికి మల్లవరం పొశె ట్ల పాలెం పెన్షన్ దారులు డబ్బులు తీసుకొని వెల్ఫేర్ అసిస్టెంట్ కాల్ చేసాడని మండల స్పెషల్ ఆఫీసర్ దృష్టికి గ్రామస్తులు గ్రామ పెద్దలు సర్పంచ్ తీసుకొని వచ్చారు

## నిబంధనలు పాటించని భాష్యం పాఠశాల పై చర్యలు తీసుకోవాలి.

### -పీఏసీ ఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ హేంబాబు చౌదరి.



**పలాస,ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్.**

కాశీబుగ్గలో నిబంధనలు పాటించని భాష్యం ప్రైవేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వజ్రపుకొత్తూరు పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు,టిడిపి నాయకుడు దువ్వాడ హేంబాబు చౌదరి కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భాష్యం పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పలాస మండల విద్యాశాఖాధికారి సిహెచ్ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని,పాఠశాలకు పూర్తి స్థాయిలో క్రీడా మైదానం లేదని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతున్నారని, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఫిట్ నెస్ లేని బస్సుల్లో విద్యార్థులను తీసుకువస్తున్నారని,ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందని ప్రశ్నించారు.పాఠశాల సమస్యల పై పాఠశాల యాజమాన్యం దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకువెళ్ళిన పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని హేంబాబు చౌదరి కోరారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని సరిచేసి అధికారులులి

**గొలుగొండ మండలం జనవరి 7 మేజి న్యూస్**






నాలుగేళ్లగా సాగుతున్న సమస్యకి కూటమి ప్రభుత్వంలో పరిష్కారంగొలుగొండ మండలం లోకొత్తమల్లంపేట పంచాయతీ పరిధిలోచెరుకు కాటా వద్ద ఉన్న ఒక విద్యుత్ స్థంభం క్రిందకి వాలిపోయి రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వ్యవసాయ పనులకు ఆటంకంగా మారిన ఈ సమస్యను రైతులు గత నాలుగేళ్లగా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు మరోసారి విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన అధికారులు ఈరోజు మరమ్మతులు చేపట్టి విద్యుత్ స్థంభాన్ని సరిచేశారు. దీంతో రైతులకు ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (%రాజు%), లైన్ ఇన్స్పెక్టర్, జూనియర్ లైన్‌మన్లకు రైతులు ధన్యవాదాలు తెలిపారు. రైతులు మాట్లాడుతూ, "నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారమవ్వడం సంతోషకరం. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలను ఇదేవిధంగా త్వరితగతిన పరిష్కరించాలి" అని కోరారు.

# విద్యార్థులు కోసం కుర్చీలు పంపిణీ



**కొత్తూరు ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్)**

కొత్తూరు మండలం మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదివ తరగతి విద్యార్థుల స్టడీ అవర్ కోసం గ్రామస్తు ల ఆర్థిక సహాయం తో కొనుగోలు చేసిన కుర్చీలు ప్లాంకులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి యల్ నరసింహం, విద్యా కమిటీ చైర్మన్ జామి భానుమూర్తి సర్పంచ్ ప్రతినిధి మొజ్జడ చక్రపాణి తదితరులు శుక్రవారం అందజేశారు. మెట్టూరు ఉన్నత పాఠశాల పదివ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధన కోసం పాఠశాల హెచ్ యం డి యల్ నరసింహం నేతృత్వం లో గత కొంత కాలం నుండి విద్యార్థులకు స్టడీ అవర్ చేపట్టారు. స్టడీ అవర్ లో విధ్యార్థులు కొంత అసౌకర్యానికి గురఔతున్నందున,కలుగుతున్న ఇబ్బందులు గుర్తించిన పాఠశాల యాజమాన్యంవిద్యాకమిటి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ ఏడాది పాఠశాల నుండి 129 మంది పదివ తరగతి విధ్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఈ సందర్భంగా హెచ్ యం డి యల్ నరసింహంమాట్లాడుతూ పదివ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ ముప్పై రోజులు కీలకమని , విధ్యార్థులు అత్యంతప్రశాంతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలనిఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో విరాళాలుఅందించిన దాతలు విద్యాకమిటి చైర్మన్ జామి భానుమూర్తి, మొజ్జాడ చక్రపాణి,బూర్లె శ్రీనివాసరావు,బర్రె యతిరాజు , గరుకు యతిరాజు, జామి జనార్ధనరావు, ఏ దశరద రావు, బి పాపారావు, శ్యామసుందర్‌వి తిరుమల రాజు , జె సంజీవరావు, గోపలకృష్ణ , పప్పు రాము, సంజీవరావు, కృష్ణారావు, మరియు పాఠశాల సిబ్బంది విరాళాలు అందజేశారు.

# తల్లిదండ్రుల పేరిట రచ్చబండ నిర్మాణం

## - సామాజిక సేవలో మార్పు విజయకుమార్

**నరసన్నపేట ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణానికి చెందిన మార్పు విజయ్ కుమార్, తన తల్లిదండ్రుల పేరు మీద ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమదైన శైలి ముందుకు సాగుతున్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలకు, సామాజిక అవసరాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సామాజిక సేవ చేస్తున్నారు. మిత్ర బృందం సహకారంతో ముందుకు నడుస్తున్నారు. ఇటీవల పోలీస్ స్టేషన్ ఆవరణలో మూగజీవాల వేదన చూసి చలించిన మూగ జీవాలను వాహనాల నుండి దింపేందుకు ర్యాంపు నిర్మాణంతోపాటు, వాటికి అవసరమైన పశుగ్రాసం మంచినీరు అందిస్తామని ముందుకు వచ్చిన విజయ్ కుమార్. తన తల్లిదండ్రుల పేరిట పోలాకి మండలం జొన్నాం గ్రామంలో రచ్చబండ నిర్మాణాన్ని చేపట్టారు. తన తండ్రికి గ్రామం తో ఉన్న అనుబంధం దృశ్య గ్రామానికి తన వంతు సహాయంగా ఈ రచ్చబండను నిర్మించి గ్రామస్తులకు అందించారు . ఇటీవల గ్రామాన్ని సందర్శించిన మిత్ర బృందముతో కలిసి కొంతసేపు ఆ రచ్చబండపై కూర్చొని తన తండ్రికి గ్రామముతో ఉన్న



అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామస్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా మార్పు విజయకుమార్ అన్నారు.

# ఉర్లాంలోని బంగారు దుకాణంలో చోరీ...

**నరసన్నపేట ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్:**

నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో శ్రీ అయ్యప్ప జ్యువలరీ బంగారం షాపులో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. నరసన్నపేట పట్టణానికి చెందిన కలి శెట్టి. అప్పలనాయుడుకు చెందిన ఈ షాపులో నలువైపులా ఉన్న తాళాలు విరిచి చోరీకి పాల్పడ్డారు.శుక్రవారం ఉదయాన్నే దుకాణానికి తాళం తీసి ఉండడాని చూసిన స్థానికులు దుకాణ యజమానికి సమాచారం అందించారు.షాపును పరిశీలించిన





యజమాని దొంగతనమైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు ఎస్ఐ దుర్గాప్రసాద్, ఏఎస్ఐ అసిరినాయుడు పోలీసులతో ఆ ప్రాంతానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. యజమాని నుండి వివరాలు రాబట్టారు. వెండి బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకు తెలియజేసిన సాఫ్ట్ యజమాని, క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించింది. కేసు దర్యాప్తు దశలో ఉంది. పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించవలసి ఉంది.

# గోల్డ్ స్టార్ జంక్షన్ సాయిబాబా గుడిలో కేజీ వెండి వస్తువులు దొంగిలించిన దుండగులు



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్)**

మండలములోని గోల్డ స్టార్ జంక్షన్ లో గల సాయిబాబా ఆలయములో గురువారం రాత్రి దుండగులు చొరబడి సాయిబాబా ధరించే కిరీటం శఠగోపం వెండి కుంధులు ఇతర వస్తువులు మొత్తంగా కేజీ వెండి దొంగియించినట్లు ఎస్ ఐ నవీన పడాల్ తెలిపారు ఆలయ ధర్మ కర్త బెహర సంతోష్ కిరణ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని విజయనగరం నుంచి వేలిముద్రల సేకరణ టీం వచ్చి ఆధారాలు సేకరించి వెళ్లారని దొంగల్ని త్వరలో పట్టుకుంటామన్నారు ప్రజలు వేసవి కాలం వేళ అప్రమత్తంగా ఉండాలని అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

# మండల అధ్యక్ష పీఠం గండివలస కే

**కొత్తూరు ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్ ):**

కొత్తూరు మండల వైసీపీ అధ్యక్షునిగా గండివలస ఆనందరావు ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ నాయకత్వం ఆదేశాలుజారీ చేసింది. ఎన్నికల తర్వాత పార్టీ నిర్మాణంలోచేర్పులు మార్పులు పార్టీ అధినాయకత్వం చేపట్టింది ఇందులో భాగంగా ఆనందరావు ను మండల పార్టీఅధ్యక్షునిగా నియమించింది.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనశక్తి వంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు అధ్యక్షుని గా నియమించేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేరెడ్డి శాంతి కి , జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల స్థాయినేత మాజీ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ ,తదితర మండల నేతల సలహాలు సూచనలు మేరకు పనిచేస్తానని అన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఎస్సై వెలమల ప్రసాదరావు

**రామభద్రపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 7,**

ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ ను కఠినంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు మేరకు పకడ్బందీగా అమలు చేస్తున్నామని అదేవిధంగాఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను వెలువడడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని రామభద్రపురం మండలంలో ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు



ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకు ముసుగులు వేసే విధంగా పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు గ్రామాల్లోశాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ప్రజల దృష్టిలోకి వస్తే వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేరులను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మత్తు పానీయాలు గంజాయి, డ్రగ్స్, సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కేకే లైన్ విలీనంపై పునః పరిశీలించాలి: ఎమ్మెల్యే

**అరకులోయ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

అంతరాష్ట్రం ఒడిశాలోని రాయగడ రైల్వే డివిజన్లో కొత్తవలస,కిరండోలు రైల్వే లైన్ (కేకే లైన్)ను విలీనం చేసే చర్యలను పునః పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం విజ్ఞప్తి చేశారు.స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేకే రైల్వేలైన్ ను రాయగడ డివిజన్లో విలీన చేస్తే అనేక రకాల సమస్యలు ఉత్పనమవుతాయన్నారు. కొత్తవలస,కిరండోలు రైల్వే లైన్ వాల్తేరు డివిజన్లో ఉండడం వల్ల అరకు, కిరండోలు రైల్వే లైన్లు అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. అంతేకాకుండా విశాఖపట్నం డివిజన్లో కేకే లైన్ ను కొనసాగిస్తే పర్యాటకంతో పాటు గిరిజన ప్రాంత ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుం దన్నారు.పర్యాటకంగా విశేష ప్రాధాన్యం ఉన్న అరకును రాయగడ డివిజన్లో కలపాలని రైల్వేశాఖ అధికారులు నిర్ణయించడం సబబుగా లేదని ఆయన చెప్పారు.ఈ ప్రాంతం పర్యాటకులు, అధికారులు,వ్యాపారులు, కళాకారులు, విద్యార్థులు, గిరిజనులు, ప్రజా సంఘాల ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకుల అభ్యర్థన మేరకు అరకు



రైల్వే లైన్ విభజించే ప్రతిపాదనను విరమించుకుని వాల్తేరు డివిజన్లో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రిను ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం కోరారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మిడి.అశోక్,పాంగి.చిన్నారావు, స్వాబి.రామ్మూర్తి, గెడ్డం.నరసింగరావు,ఒలేసి. రాజ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు న్యాయ విజ్ఞానం

# ప్రతీ ఒక్కరికీ ఉండాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్:**

విద్యతో పాటు న్యాయ విజ్ఞానం ప్రతీ ఒక్కరికీ ఉండాలని తద్వారా శాంతియుత సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు అన్నాడు. శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాదికారసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9 న జరగనున్న ప్రపంచ వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం నగజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద గల తిరుమల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాయుడు మాట్లాడుతూ ఆర్టికల్ 21 గురించి విపులంగా వివరించారు. రాజ్యాంగం పిల్లలకు అనేక హక్కులు కల్పించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంగించకూడదన్నారు. స్వేచ్ఛ .సమానత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులని. వీటిని ఉల్లగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చదువుకోవలిసిన వయస్సులో ఉన్న విద్యార్థులు ఎక్కడైనా వెట్టి చాకిరి చేస్తూ కనిపిస్తే జిల్లా న్యాయ సేవాధికారసంస్థ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం చేసే పనిలో ఖచ్చితత్వం ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులు, దేశ




భవిష్యత్తు మీ చేతుల్లో ఉందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ న్యాయ నిపుణులు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్ లెవెల్స్ ఎక్కువగా ఉండాలి. గురువులు చెప్పిన విషయాలు శ్రద్ధగా విని తిరిగి చదవడం చాలా ముఖ్యం అన్నారు. ఏ రోజు చెప్పినది ఆ రోజు చదవడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది. ఫైనల్ ఎగ్జామ్ సులభంగా రాయవచ్చు... అని న్యాయమూర్తి సన్యాసి నాయుడు సూచించారు.. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాసంస్థ సభ్యులు గేదెల ఇందిరా ప్రసాద్. కళాశాల ప్రిన్సిపాల్ విటి నాయుడు,.. ఎంవీజీ శంకర్, కళాశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్డియాలజీ మాధవనాయుడును అభినందిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్:**

బొబ్బిలి పట్టణం లోని బలిజిపేట రోడ్డు లో శ్రీ వేంకటేశ్వర జనరల్ మరియు కార్డియాలజీ ఆసుపత్రి ని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన) శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు ప్రముఖ కార్డియాలజీ యాండ్రాపు మాధవనాయుడు, లావణ్య దంపతులను ఆశీర్వదించారు. ముందుగా ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మం నాయుడు లను మాధవనాయుడు శాలువాతో సన్మానించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, సోదరుడు వేణు గోపాల్ నాయుడు లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లచ్చిపతుల వెంకటరమణ, లక్ష్మి దంపతులు, దత్తి సత్యనారాయణ, డిఇఇ సత్యనారాయణ, రాము, ఎల్. శ్రీరాములు, కె. సింహాచలం, చల్ల త్రివేది, దత్తి పార్ధ శారధి, మడక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామివారి

# హుండీ లెక్కింపు

## - ఉప కమీషనర్ భద్రాజి

**శ్రీకాకుళం టౌన్,ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్:**

అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను ఫిబ్రవరి 11వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు ఉప కమీషనర్ భద్రాజి ఒక ప్రకటన జారీ చేశారు.

## మండల విద్యాశాఖ అధికారి జి.కృష్ణారావు అకాల మరణం

# విద్యా వ్యవస్థకి తీరని లోటు

## ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం మండల విద్యాశాఖ అధికారి జి కృష్ణారావు అకాల మరణం విద్యా వ్యవస్థకి తీరనిలోటని, ప్రభుత్వ పాఠశాలలను మంచి బాగా తీర్చిదిద్దే మంచి వ్యక్తిఅని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్. అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న కృష్ణారావు గురువారం ఆయన మృతి చెందారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు ఆయన మృతి తీరనిలోటని ఆ కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు. విద్యా రంగంలో ఆయన సేవలు విద్యావ్యవస్థ. మరువదని, ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని తెలిపారు.



## రంగాపురంలో వైభవంగా శ్రీ నూకాలమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ట

# మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 07(మేజర్ న్యూస్)**

మండలములోని, రంగాపురం గ్రామంలో గురువారం జరిగిన గ్రామదేవత శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్ట వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమములో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, సర్పంచ్ ఆవాల సత్యనారాయణ వైస్ సర్పంచ్ దాసరి దాలినాయుడు ఆర్జీపేట కిష్టప్పదొర, దాసుల్లాపాలెం ప్రసాద్ గ్రామ పెద్దలు పాలోగొన్నారు.

# రాష్ట్ర బంద్‌కు పెసా కమిటీ సంపూర్ణ మద్దతు

**అరకులోయ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:**

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల. అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల11,12 వ తేదీల్లో అఖిలపక్షం చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు పెసా కమిటీ కార్యదర్శి పొద్దు.బాలదేవ్ తెలిపారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా 48 గంటల పాటు నిర్వహించే బంద్ విజయవంతానికి మండలంలోని పెసా కమిటీ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు పూర్తి సహకారం అందించి నిరసన వ్యక్తం చేస్తారన్నారు.ఏజెన్సీలో 3 స్టార్,5 స్టార్ హోటళ్ల నిర్మాణానికి కోట్ల



రూపాయల మేర పెట్టుబడులు రావాలంటే 1/70 చట్టం అడ్డు వస్తోందని రాష్ట్ర శాసనసభ సభాపతి వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా ఆదివాసులకు సంక్రమించిన హక్కులు,చట్టాలను అవహేళన చేయాలనుకోవడం బాధ్యత గల స్పీకర్ కు తగదని ఆయన చెప్పారు.గిరిజన చట్టాలపై కూటమి ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలని పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో మండల పరిధిలోని 14 పంచాయతీలకు చెందిన పెసా కమిటీ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు సుంకరి.ఆనంద్, మొర్డోన్.రమేష్, కె.జగన్నాథం, నూతన ప్రసాద్,కె. రామన్న,గురుమూర్తి,రామారావు,దాశరథి, నాగులు, గురు, జె.సురేష్,అర్జున్ పాల్గొన్నారు.